తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 31
పేజీలు - 8
వెల - రూ 5 : 00
prajamantalu.com
# ప్రజా మంటలు
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
బుధవారం 21, జూన్-2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు



# సమస్య ఏదైనా పరిష్కరించడం..

- అభివృద్ధి ఏదైనా చేపట్టడం..
- తెలంగాణలో కెసిఆర్‌కు మాత్రమే సాధ్యం
- విపక్షాల విమర్శలకు ఆగం కావద్దు
- విద్యాదినోత్సవంలో మంత్రి కెటిఆర్ వెల్లడి

రాజన్న సిరిసిల్ల,జూన్20 : సమస్య ఏదైనా పరిష్కరించడం, అభివృద్ధి ఏదైనా చేపట్టడం తెలంగాణలో మాత్రమే సాధ్యమయ్యిందని మంత్రి కెటిఆర్ అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో చేయని పనంటూ లేకుండా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇవన్నీ గమనించని కొందరి విమర్శలను పట్టించుకోవాల్సిన పని లేదన్నారు. ఎవడో వచ్చి నాలుగు స్పీచ్‌లు కొట్టంగానే, ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వగానే ఆగమాగం మాటలు మాట్లాడగానే మనం కూడా ఆగం కావొద్దు.. ఈ రాష్ట్రం ఎవరి వల్ల బాగు పడుతుందో ఆలోచించాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్ సూచించారు. 57 ఏండ్లలో గుడిని, బడిని పట్టించుకోలేదు.. సాగునీటి గోస తీర్చలేదు కానీ.. ఇప్పుడు వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారని ప్రతిపక్షాలపై కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్లారెడ్డిపేటలో రూ. 8.5 కోట్లతో అభివృద్ధి చేసిన విద్యా క్యాంపస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.మనం ఖర్చు చేసే ప్రతి పైసాను సమగ్రంగా ఆలోచించి ఖర్చు పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. ప్రజలకు అవసరమైన వాటిని తప్పకుండా చేయాలి. మా కంటే ముందున్న ప్రభుత్వాలు ఏం చేశాయి..? ఒక బడిని బాగు చేద్దామన్న ఆలోచన లేదు.. కానీ ఇప్పుడొచ్చి పెద్ద పెద్ద మాటలు మిగతా 2లో..



## బిఆర్ఎస్ నేతలను వదలని
# ఐటి నీడ



### విచారణలో మరిన్ని ప్రశ్నలు సంధించే అవకాశం

హైదరాబాద్,జూన్18(ప్రజామంటలు) : బిఆర్ఎస్ నేతలకు ఇంకా ఐటి దాడుల భయం వదల్లేదు. విచారణలు ఉన్నాయన్న సంకేతాలు ఇచ్చారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చి పత్రాలతో హాజరు కావాలని ఆదేశించారు. మిగతా 2లో..

# కెసిఆర్ వల్లనే సర్వతో ముఖాభివృద్ధి

- రాష్ట్రం ఏర్పడ్డ తరవాతనే మారిన ముఖచిత్రం
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు



సిద్దిపేట,జూన్20(ప్రజామంటలు) : తెలంగాణ ఏర్పడడం, కెసిఆర్ సిఎం కావడం వల్లనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. అన్నిరంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించామని అన్నారు. దవాఖానాలు మొదలు, బడుల వరకు ఆధునికతను సంతరించుకున్నాయని అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని రింగ్ రోడ్డు వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత ఉత్సవం కార్యక్రమం ద్వారా మంత్రి తన్నీరు హరీష్ రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు రన్ వేను తలపించేలా సిద్దిపేటలో రింగ్ రోడ్డు నిర్మాణం జరిగిందని, రింగు రోడ్డు నిర్మాణంలో చెట్లు తొలగించడంతో ఎంతో బాధ కలిగిందని, రింగ్ రోడ్డు చుట్టూ రెండు వైపులా మొక్కలు నాటి పెద్దవి చేసేందుకు 3 కోట్ల 34 లక్షల రూపాయలతో అటవీ శాఖ మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించిందన్నారు. మిగతా 2లో..

# అభివృద్ధికి దశాబ్ది ఉత్సవాలే తార్కాణం

### ఉమ్మడి జిల్లాలో విద్యారంగం అభివృద్ధికి పెద్దపీట
### విద్యా దినోత్సవ వేడుకల్లో మంత్రి జగదీశ్ రెడ్డి



నల్లగొండ,జూన్20 : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధికి దశాబ్ది ఉత్సవాలే నిలువెత్తు తార్కాణమని విద్యుత్‌శాఖ

## తెలంగాణలో ఉద్యోగులకు
# తీపి కబురు



- 2.73 శాతం డిఎ పెంచుతూ ఉత్తర్వులు

హైదరాబాద్,జూన్18(ప్రజామంటలు) :తెలంగాణలో ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డీఏ పెంచుతూ 'సోమవారం ఉత్వర్వులు జారీ చేసింది. 2.73 శాతం పెంచింది ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు పూర్తయి పదో ఏట అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ద ఉత్సవాలలో భాగంగా సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జూన్ నెల వేతనంతో పెరిగిన డీఏ చెల్లించనున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు వెల్లడించారు. ప్రభుత్వ తాజా ఉత్వర్వులతో పెన్షనర్లతో సహా 7.28 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. అందరి శ్రేయస్సే సీఎం కేసీఆర్ ధ్యేయమని అన్నారు. మే డే సందర్భంగా తెలంగాణ సీఎం కేసీఆర్ పారిశుధ్య కార్మికులకు శుభవార్త చెప్పారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను రూ.1000 మేర పెంచుతూ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తద్వారా 1 లక్షా 6 వేల 474 మంది కార్మికులకు మిగతా 2లో..

# ఆటోలో యువతి గొంతుకోసిన దుండగుడు

ముంబయి,జూన్20 : కదులుతున్న ఆటోలో ఓ మహిళ గొంతుకోసి హత్య చేసిన సంఘటన ముంబయిలోని సకినాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కైరాణి రోడ్డు దత్ నగర్‌లో ఓ ఆటోలో దీపక్ బోర్సే, పంచశీల వెళ్తున్నారు. ఆటో రన్నింగ్‌లో ఉన్నప్పుడు పంచశీల గొంతును దీపక్ కత్తితో కోశాడు. ఆమె ఆటోలో నుంచి బయటకు దూకి తప్పించుకోవడానికి ప్రయత్నించింది. ఆమె కొంచెం దూరం తరువాత స్పృహ తప్పి పడిపోవడంతో దీపక్ ఆమె మెడపై పలుమార్లు కత్తితో పొడిచాడు. వెంటనే స్థానికులు స్పందించి ఆమెను ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె చనిపోయిందని వెల్లడించారు. నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# వైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి తలసాని



హైదరాబాద్,జూన్20(ప్రజామంటలు) : బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. మంగళవారం ఉదయం 9.30 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభమైంది. కల్యాణానికి ప్రభుత్వం తరఫున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబసమేతంగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా భక్తులు భారీగా కల్యాణోత్సవానికి విచ్చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఎల్లమ్మ అమ్మవారి కల్యాణాన్ని ప్రజలు టీవీల్లో వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకునేలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏటా ఆషాడ మాసం మొదటి మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్స వాల్లో భాగంగా సోమవారం ఘనంగా ఎదుర్కోళ్లు నిర్వహించారు. మంగళవారం అంగరంగ వైభవంగా ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. చివరిగా బుధవారం సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారు. అంతటితో అమ్మవారి కల్యాణోత్సవాలు ముగుస్తాయి.

# నేడు,రేపు తెలంగాణ సాహిత్య సభలు




- కవిత అధ్యక్షతన అవలోకనం
- హాజరుకానున్న నిజామాబాద్ సాహితీ ప్రముఖులు

నిజామాబాద్,జూన్20 : తెలంగాణ సాహిత్య సభల్లో భాగంగా ఈ నెల 21, 22వ తేదీల్లో హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత జాగృతి తెలంగాణ సాహిత్య అవలోకనం సదస్సు నిర్వహించనుంది. ఈ సదస్సుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సాహితీ ప్రముఖులు హాజరు కానున్నట్లు భారత జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అధ్యక్షతన జరిగే ఈ సభలలో ప్రముఖ కవి నాళేశ్వరం శంకరం గౌరవ అతిథిగా మిగతా 2లో..

# అసోంను ముంచెత్తిన వర్షాలు

### వరదల్లో చిక్కుకున్న వేలాదిమంది



గౌహతి,జూన్20 : అస్సాంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ఆ జిల్లాల్లో సుమారు 31 వేల మంది వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఐఎండీ ఇప్పటికే రెడ్ అలర్ట్ వార్నింగ్ ఇచ్చింది. రానున్న అయిదు రోజుల్లో మరికొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొన్నది. లఖింపూర్ జిల్లాలో సుమారు 22 వేల మంది వరద నీటిలోనే ఉన్నారు. దిబ్రఘర్, కోక్రాజార్ జిల్లాల్లోనూ వేలాది మంది వరద నీటి ప్రభావానికి గురయ్యారు. ఏడుజిల్లాల్లో 25 రిలీఫ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ప్రభుత్వం నడిపిస్తోంది. కొన్ని ప్రదేశాల్లో కొండ చరియలు విరిగిపడుతున్నాయి. దిమా హసావో, కామరూప్ మెట్రోపాలిటిన్, కరీంగంజ్ ప్రదేశాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. సోనిత్‌పూర్, నగావ్, నాల్బరి, బాక్సా, చిరాంగ్, దర్రాంగ్, దేమాజి, గోల్‌పారా, గోలాఘాట్, కామరూప్, కోక్రాజార్, లఖింపూర్, దిబ్రూగర్, కరీంగంజ్, ఉదల్‌గిరి పట్టణాల్లో రోడ్లు, బ్రిడ్జులు కొట్టుకుపోయాయి.

## ప్రజానాడి




# ఒడిశా రైలు ప్రమాదంపై సిబిఐ విచారణ

### తప్పించుకుపోయిన సెక్షన్ సిగ్నల్ ఇంజనీర్

భువనేశ్వర్,జూన్20 : ఒడిశా రైలు ప్రమాదంపై విచారణ జరుపుతున్న సెంట్రల్ బ్యూరో ఇన్వెస్టిగేషన్ అధికారులు సోమవారం బాలాసోర్ లోని సోరో సెక్షన్ సిగ్నల్ జూనియర్ ఇంజినీర్ ఇంటికి సీలు వేశారు. రైలు ప్రమాదంపై సీబీఐ విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. దర్యాప్తు బాధ్యతలు చేపట్టిన తర్వాత సీబీఐ అధికారులు ప్రాథమిక విచారణలో భాగంగా సోరో సెక్షన్ సిగ్నల్ జూనియర్ ఇంజినీర్ ను ఇటీవలె గుర్తు తెలియని ప్రాంతంలో ప్రశ్నించారు. అయితే, విచారణలో భాగంగా సీబీఐ అధికారులు మరోసారి బాలాసోర్ వెళ్లారు. జూనియర్ ఇంజినీర్ ను ప్రశ్నించేందుకు వెళ్లగా.. ఆ అధికారి ఇప్పుడు కనిపించకుండా పోయాడు. కుటుంబంతో సహా అదృశ్యమయ్యాడు. దీంతో అతడు ఉంటున్న ఇంటిని అధికారులు సీజ్ చేశారు. రైలు కార్యకలాపాల విషయంలో సిగ్నల్ ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తారు. సిగ్నల్స్, ట్రాక్ సర్క్యూట్‌లు, పాయింట్ మెషీన్‌లు, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల రిపేరింగ్, నిర్వహణ వంటివి వారి పర్యవేక్షణలోనే ఉంటాయి. దీంతో దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు జూనియర్ ఇంజనీర్ ను విచారిస్తున్నారు.

# విద్యారంగానికి రూ.19,093 కోట్ల కేటాయింపు

- విద్యారంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధికి ఆస్కారం
- చదువుకు ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక సిఎం కెసిఆర్
- నేటినుంచి నిజాంసాగర్ కాల్వలకు నీటి విడుదల
- తెలంగాణ విద్ఆయదినోత్సవంలో స్పీకర్ పోచారం



కామారెడ్డి,జూన్20 : రాష్ట్రంలోని పేదలందరికీ నాణ్యమైన అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ ఏడాది విద్యారంగానికి రూ.19,093 కోట్లను కేటాయించిందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యారంగానికి ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్దమొత్తంలో నిధులు కేటాయించలేదని అన్నారు. అలాగే విద్యారంగాన్ని అత్యంత దూరదృష్టితో పటిష్టం చేస్తున్న ఏకైక సిఎం కూడా కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో తెలంగాణ విద్యాదినోత్సవాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుతో మనిషికి జ్ఞానం కలుగుతుంది. మంచి చెడులు తెలుస్తాయి. మంచి నడవడిక అలవాటవుతాయని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 26,065 విద్యాలయాలు ఉండగా వీటిలో 26 లక్షల మంది పిల్లలు చదువుకుంటు న్నారని వెల్లడించారు.రాష్ట్రంలో 1002 గురుకులాలు ఉండగా వీటిలో 5.59 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వివరించారు. గురుకులాల బ్జడెట్ రూ.784 కోట్ల నుంచి రూ.3,400 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు.కార్పొరేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.ప్రజాప్రతినిధులు విద్యాలయాలను నిత్యం సందర్శించినపుడే నాణ్యత పెరుగుతుందని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమర్థతతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు వస్తున్నాయి. చదువుకున్న యువతకు ప్రైవేటు రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. జూన్ 26 నుంచి వానాకాలం రైతుబంధు నిధులు రైతులకు అందనున్నాయని స్పీకర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువలకు నీటిని విడుదల చేస్తున్నామని పోచారం వెల్లడించారు.అవసరమైతే మిగతా 2లో..

# తరగతి గదులే భవిష్యత్‌కు మూలస్తంభాలు

- విద్యాదినోత్సవం సందర్భంగా కెటిఆర్ ట్వీట్
- సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాలకు శ్రీకారం





రాజన్నసిరిసిల్ల,జూన్20 : తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తుంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. విద్యతోనే వికాసం.. విద్యతోనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ప్రతి తరగతి గది.. తరగని విజ్ఞాన గని.. ఆ నాలుగుగోడలే.. దేశ భవిష్యత్తుకు మూలస్తంభాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సిద్ధాంతాన్ని నమ్మడమే కాదు.. అక్షరాలా ఆచరించింది తెలంగాణ ప్రభుత్వం.. తొమ్మిదేళ్ల ప్రగతి ప్రస్థానంలో సరికొత్త విద్యా విప్లవం.. యావత్ దేశానికే పాఠాలు నేర్పుతోంది తెలంగాణ ప్రభుత్వం అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మన ఊరు-మన బడితో సమూల మార్పులు చేశామన్నారు. 26 వేల పాఠశాలలకు సరికొత్త రూపురేఖలు వచ్చాయన్నారు. మన భావితరాలకు బంగారు బాటలేసే.. ఈ మహా యజ్ఞంలో మేముసైతం అంటూ మనసుపెట్టి పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థిని నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు, కాలేజీలు నెలకొల్పి నాణ్యమైన విద్యను అందిస్తుంది. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు మౌలిక వసతులను కల్పిస్తుంది. ఈ క్రమంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యాదినోత్సవం జరుపుకుంటున్నారు. అందులో భాగంగా మంత్రి కెటిఆర్ ముందుగా గంభీరావుపేట మండలం గోరంట్యాల లోని పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఆ తర్వాత ఎల్లారెడ్డి పేటకు చేరుకున్నారు. ఎల్లారెడ్డిపేటలో పాఠశాల భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్‌కుమార్‌తోపాటు పలువురు నేతలు ఉన్నారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- ఆలయాల్లో నేడు ఆధ్యాత్మిక దినోత్సవం
- మామిడి తోరణాలు, పూలు, విద్యుత్తు దీపాలతో ఆలయాల అలంకరణ
- వేదపారాయణం,అభిషేకాలు, హోమాల నిర్వహణ



హైదరాబాద్,జూన్20 : రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. మామిడి తోరణాలు, పూలు, విద్యుత్తు దీపాలతో ఆలయాలను అలంకరించడం తోపాటు వేద పారాయణం, అభిషేకాలు, హోమాలు, హరికథలు, కవి సమ్మేళనం, సత్కారాలు, శాస్త్రీయ సంగీతం, నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. కొత్తగా 2,043 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3,645 దేవాలయాలకు ఈ పథకం వర్తిస్తుండగా కొత్త వాటితో కలుపుకుని మొత్తం 6,661 దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలు కానుందన్నారు. ధూప దీప నైవేద్య అర్చకుల వేతనాలను రూ.6,000 నుంచి రూ.10,000 లకు పెంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే దీన్ని అమలు చేస్తామని తెలిపారు. ఆధ్మాత్మిక దినోత్సవం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన నున్నట్లు వివరించారు. రేపటి నుంచి భక్తులకు అందుబాటులోకి మి లలెట్ ప్రసాద సేవలను ప్రారంభిస్తు న్నామని వెల్లడించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి వారి బంగారం, వెండి నాణెలిల అమ్మకం, ఆన్ లైన్ టికెట్ సేవల ప్రారంభం, రాయగిరి వేదపాఠశాల నిర్మాణానికి భూమిపూజ, అన్నదాన సత్రం ప్రారంభం, ప్రెసిడెన్షియల్ సూట్ సమీపంలో కల్యాణ మండపాన్ని ప్రారంభించనున్నటుల్ వివరించారు.

# బిఆర్ఎస్ నేతలను వదలని ఐటి నీడ

(మొదటిపేజీ తరువాయి)

ఐటీ విచారణకు రావాలంటూ బీఆర్ఎస్ నేతలకు నోటీసులు అందాయి. 84 గంటల పాటు పైళ్ల శేఖర్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఐటీ ముమ్మర తనిఖీలు నిర్వహించింది. సోదాల్లో స్వాధీనం చేసుకున్న పలు డాక్యుమెంట్స్, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్స్ ఆధారంగా పైళ్ల శేఖర్‌రెడ్డికి ఐటీ నోటీసులు జారీ చేసింది. సంబంధిత వివరాలు, ఆధారాలతో హైదరాబాద్‌లోని ఐటీ ఆఫీస్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఐటీ అధికారులు పేర్కొన్నారు. శేఖర్‌రెడ్డితోపాటు జనార్ధన్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కూడా నోటీసులు ఇచ్చినట్టు సమాచారం. ఇటీవల అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలను ఆదాయ పన్ను శాఖ అధికారులు హడలెత్తించారు. 50 బృందాలుగా ఏర్పడిన అధికారులు ఏకకాలంలో బీఆర్ఎస్ ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు, మరో నాయకుడి ఇళ్లలో సోదాలు చేశారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ నాయకుడు కొండపల్లి మాధవ్ ఇళ్లలో దాడులు చేశారు. ఆదాయ పన్ను లెక్కల్లో తేడాలుండడంతోనే ఈ సోదాలు చేసినట్లు సమాచారం. అయితే ఒకేసారి ముగ్గురు నేతల ఇళ్లలో ఐటీ దాడులు జరగడంతో బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. రెండేళ్ల కిందట కూడా బీఆర్ఎస్ నేతలకు ఐటీ అధికారులు షాక్ ఇచ్చారు. అప్పుడు కొందరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. సోదాలు పెద్దఎత్తున జరగకపోయినప్పటికీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆందోళన చెందారు. తిరిగి వారం క్రితం ఏకకాలంలో ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు, మరో నేత ఇళ్లు, సంస్థల్లో సోదాలు చేపట్టడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణలో ఉద్యోగులకు తీపి కబురు

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనం చేకూరనుంది. పెరిగిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. మే నెల నుంచి పెరిగిన వేతనాలను పారిశుధ్య కార్మికులు అందుకోనున్నారు. పనిలో పనిగా ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసి కార్మికుల వేతనాల పెంపునకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి, మెట్రో వాటర్ వర్క్స్ తో పాటు, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలల్లో పనిచేస్తూ ప్రస్తుతం జీతం అందుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ నెల నెలా పెరిగిన వేయి రూపాయల వేతనం అదనంగా జీతంతో పాటు కలిపి అందుతుందని సీఎం కేసీఆర్ తెలిపారు. పెరిగిన వేతనాలు తక్షణమే అమలులోకి వస్తాయని సీఎం తెలిపారు. 'సఫాయన్న నీకు సలాం అన్న' అనే నినాదంతో పారిశుద్ధ్య కార్మికుల కృషిని, త్యాగాలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని సీఎం అన్నారు. రాష్ట్రంలో కష్టించి పనిచేసే ప్రతీ ఒక్క కార్మికుని సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్ గత మేలో నిర్ణయించారు. దీనికి సంబంధించి విధానాలను ఖరారు చేయాలని పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాను సీఎం కేసీఆర్ ఆదేశించారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీల పని తీరును మదింపు చేయడానికి జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు వేయాలని కేసీఆర్ సూచించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్, జిల్లా ఫారెస్టు అధికారి, జిల్లా ఎస్పీ లేదా డీసీపీ మెంబర్లుగా ఉంటారు. దీనికి రాష్ట్రస్థాయి నుండి ఒక సెక్రటరీ స్థాయి లేదా హెచ్ఓడీ స్థాయి ఆఫీసర్ పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు.



జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ టాను నాయక్ మ్యూజియం ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహాన్ ఒక ప్రకటన విడదల. ఆనాడు భూమికొాసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాటం చేసి అమరుడయ్యాడని గుర్తు చేశారు.



**జగిత్యాల రూరల్ మండల చల్ గల్ గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మ ణులు గొల్లపల్లి అంజయ్య, వెయ్యిగండ్ల నవీన్ లకు చెందిన సెలూన్ షాప్ లు, మరియు పంక్చర్ షాప్ ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోగా సెలూన్ షాప్ ను పరిశీలించి ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని, సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

# సమస్య ఏదైనా పరిష్కరించడం..

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతున్నారు. బడిని, గుడిని పట్టించుకోలేదు. కరెంట్, సాగు నీళ్లు ఇవ్వలేదు. ఎవడో చెప్పిండని కాదు.. మన ప్రణాళిక ప్రకారం పని చేయాలి. అయిన పనుల గురించి మాట్లాడటం లేదు. ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్‌కు అర పైసానైనా సాయం చేసిండా..? ఒక్క నవోదయ పాఠశాలనైనా వచ్చిందా..? కస్తూర్బా కాలేజీ వచ్చిందా..? మెడికల్ కాలేజీ రాదు.. నర్సింగ్ కాలేజీ ఇవ్వరు. మళ్లీ సిగ్గు లేకుండా డిగ్రీ కాలేజీ ఇవ్వాలని మాట్లాడుతారని కేటీఆర్ ధ్వజమెత్తారు. బరాబర్ ఎల్లారెడ్డిపేటకు డిగ్రీ కాలేజీ వస్తది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ నువ్వేవడో ఆందోళన చేసినందుకు కాదు. ఎల్లారెడ్డిపేట ప్రజల మీద ప్రేమతోని కేసీఆర్ డిగ్రీ కాలేజీ ఇస్తారు. కార్లకు అడ్డపడటం, ధర్నాలు చేయడం కాదు.. చేతనైతే, దమ్ముంటే.. కేంద్రం నుంచి ఓ రెండు కాలేజీలు, ఓ రెండు పరిశ్రమలు తీసుకురావాలి. సిరిసిల్ల నేతన్నల కోసం ఒక మెగా పవర్‌లూమ్ క్లస్టర్ తీసుకురావాలి. కరీంనగర్‌లో ఒక ట్రిపుల్ ఐటీ తీసుకురా..? అలా విద్యలో పోటీ పడాలని బీజేపీ నేతలకు కేటీఆర్ సవాల్ విసిరారు. పలకతో వచ్చి పట్టాతో వెళ్లాలనే ఉద్దేశంతో గంభీరావుపేటలో కేజీ టు పీజీ క్యాంపస్ ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. 3 దశల్లో 510 ప్రభుత్వ పాఠశాలల్లో 12 మౌలిక సదుపాయాల, వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల పరిధిలో ? 60 పాఠశాలల్లో 22 వేల మంది విద్యార్థులకు కంప్యూటర్ చాంప్స్ పేరుతో బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలను టీ ÷ఫైబర్‌తో అనుసంధానం చేయనున్నామని చెప్పారు. సిరిసిల్ల ఇప్పటికే అనేక అంశాల్లో దేశంలోనే ముందుంది అని కేటీఆర్ తెలిపారు. దేశంలో విద్య విషయంలో బెస్ట్ స్కూల్ ఎక్కడా ఉన్నాయంటే సిరిసిల్ల అనే పేరు రావాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మానవ సంబంధాలు, జీవ కారుణ్యంపై అవగాహన పెంపొందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదులో మండలాలు, ప్రజా ప్రతినిధులు పోటీ పడాలి. రాజన్న సిరిసిల్ల జిల్లాను విద్యా ప్రమాణాలలో దేశంలోనే ఆదర్శంగా నిలపాలని కేటీఆర్ సూచించారు. కార్యక్రమంలో మాజీఎంపి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు,రేపు తెలంగాణ సాహిత్య సభలు

(మొదటిపేజీ తరువాయి)

హాజరు కానున్నారు. జిల్లాకు చెందిన భారత జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీనాచారి సాహిత్య సభల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జిల్లాకు చెందిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్.. తెలంగాణ రేడియో రూపకాలు అనే అంశంపై పత్ర సమర్పణ చేయునున్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య త్రివేణి.. తెలంగాణ కథా విమర్శ అనే అంశంపై, ఆచార్య కే లావణ్య తెలంగాణ భాషపై ఉర్దూ పారాశీ భాషల ప్రభావం అనే అంశంపై, డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి తెలంగాణ అధి విమర్శ అనే అంశంపై పత్ర సమర్పణ చేయనున్నారు. డాక్టర్ కాసర్ల నరేశ్ రావు తెలంగాణ గేయ సాహిత్యంపై పత్ర సమర్పణ చేస్తారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన రచయితల వ్యాసాలన్నీ తెలంగాణ సాహిత్య అవలోకనం అనే గ్రంథంలో ముద్రితం కానున్నాయి.

అలాగే జిల్లాకు చెందిన ప్రముఖ కవులు తిరుమల శ్రీనివాస్ ఆర్య, నరాల సుధాకర్, కంకణాల రాజేశ్వర్, ఆచార్య శ్రీధర, పురాని అజయ్ కుమార్, మేక రామస్వామి, తొగర్ల సురేశ్, మద్దుకూరి సాయిబాబు ఈ సభలకు హాజరు కానున్నారని ఆయన వివరించారు. జిల్లాకు చెందిన సాహిత్య అభిమానులు అందరూ సాహిత్య సభలకు హాజరు కావలసిందిగా ఆయన ఆహ్వానించారు.

# కెసిఆర్ వల్లనే సర్వతో ముఖాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)



160 కోట్ల రూపాయలతో 41 కిలోమీటర్ల రింగ్ రోడ్డును యుద్ధప్రాతిపదికన నాలుగు నెలల్లో పూర్తి చేశామని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. మన ప్రజలు మన ప్రాంతం అనే చిత్తశుద్ధితో చేస్తున్న పనులకు ఇది నిదర్శనమని హరీష్ రావు ప్రశంసించారు. తెలంగాణ రాకుంటే కెసిఆర్ సిఎం కాకుంటే ఇవన్నీ సాధ్యమయ్యేనా? అని అడిగారు. పుల్లూరులో 9 కోట్ల రూపాయలతో రహదారుల అభివృద్ధికి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. పిడబ్ల్యుడి రోడ్డు నుండి పుల్లూరు వరకు 2 కోట్ల 95 లక్షల రూపాయలతో డబుల్ లైన్ బిటి రోడ్డు, పుల్లూరు ఎస్సీ కాలనీ నుండి రామంచ వరకు 3 కోట్లతో బిటి రోడ్డు, నారాయణరావుపేటకు 1.80 కోట్లతో రోడ్డు, గాడిచర్ల మీదుగా నాసర్ పురా వరకు 1 కోటి 56 లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మత్తు పనులు, 40 పుల్లూరు గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పిహెచ్సి, ఎఎన్ఎం సబ్ సెంటర్, అర్బన్ పిహెచ్సి మరమత్తు పనులను డిఎం అండ్ హెచ్ ఓ త్వరగా పూర్తి చేయాలని అధికారులను హరీష్ రావు కోరారు. ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు పడకున్న మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నుండి పంటలకు సాగు నీరు అందిస్తా రైతులు అధైర్య పడొద్దని సూచించారు. తక్కువ నీటితో తక్కువ సమయంలో పండే పంటలను వేయాలని, అధిక లాభాలను అర్జించే పామాయిల్ తోటలను పెట్టాలని సూచించారు. వర్ష భావంతో మహారాష్ట్రలో త్రాగునీరు సరఫరాకు కోత పెట్టారని గుర్తు చేశారు. జులై 10 వరకు వర్షం పడదని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారని, కాలేశ్వరం గోదావరి నీటితో మనం వర్షం పడుకున్న ముందుకు వెళ్తున్నామన్నారు. కాలం రాకుండా సిఎం కెసిఆర్ ముందుచూపుతో చేపట్టిన కాలేశ్వరం నీటితో మన చెరువులను నింపుకుంటున్నామని వివరించారు. తన శరీరంలోని ప్రతి రక్తపు బొట్టు ప్రజల కోసం దారపోస్తానని చెప్పారు. ప్రజలు గౌరవం పెంచిన దానిని మీరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, డిఎఫ్ఒ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దశాబ్ది ఉత్సవాలే తార్కాణం

(మొదటిపేజీ తరువాయి)



మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. అధికారిక లెక్కలు జరిగిన అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన విద్యా దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఆయన గడిచిన తొమ్మిదేళ్ల వ్యవధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యా రంగంలో సాధించిన విజయాలను ఆయన గణాంకాలతో సహా సోదాహరణంగా వివరించారు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగానే స్పందించారు. తొమ్మిదేళ్ల వ్యవధిలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని నిరూపిస్తే కాంగ్రెస్ నేతలు ముక్కులు నేలకు రాస్తారా? అంటూ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ముక్కులు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే క్షమాపణ చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# నందన్ నీలేకని భారీ విరాళం

## తను చదువుకున్న ముంబై ఐఐటికి 315 కోట్ల విరాళం

న్యూఢిల్లీ,జూన్20 : ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని. ఐఐటీ బాంబేకు చెందిన పూర్వ విద్యార్థుల గ్రూపునకు 315 కోట్లు విరాళం ఇచ్చారు. ఐఐటీ బాంబే 50 ఏళ్ల వేడుకల్ని నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన ఈ విరాళం ప్రకటించారు. 1973లో ఐఐటీ బాంబేలో ఆయన ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ చేశారు. తన విరాళంతో ఆ విద్యా సంస్థలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఇంజినీరింగ్, టెక్నాలజీ రంగాల్లో పరిశోధనలు పెంచనున్నట్లు చెప్పారు. టెక్నాలజీ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను డెవలప్ చేయనున్నట్లు ఓ ప్రకటలో వెల్లడించారు. ఐఐటీ బాంబే తన జీవితంలో ఓ కీలకమైందని, తన భవిష్యత్తును తీర్చిదిద్దిందని, నా భవిష్యత్తుకు ఫౌండేషన్ వేసిందని, ఆ ప్రఖ్యాత విద్యా సంస్థతో 50 ఏళ్ల అనుబంధం ఏర్పడిందని, ఆ సంస్థ భవిష్యత్తుకు తోచిన రీతిలో సహాయం చేయదలుచుకున్నానని నందన్ నిలేకని తన రిలీజ్‌లో తెలిపారు. గతంలోనూ ఐఐటీ బాంబేకు నిలేకని 85 కోట్లు డొనేట్ చేశారు. దీంతో ఆయన మొత్తం కాంట్రిబ్యూషన్ 400 కోట్లకు చేరింది.

# కేదార్‌నాథ్ ఆలయ ఘటన విచారణకు ఆదేశించిన ఆలయ కమిటీ

డెహ్రాడూన్,జూన్20 : ఉత్తరాఖండ్ లోని హిమాలయాల్లో వెలసిన కేదార్ నాథ్ ధామ్ ఎంతో పవిత్రమైనది. గత కొన్ని రోజులుగా కేదార్ నాథ్ ఆలయానికి సంబంధించిన ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో చర్చనీయాంశమవుతోంది. తాజాగా పవిత్ర కేదార్ నాథ్ ఆలయ గర్భగుడిలో జ్యోతిర్లింగంపై ఓ భక్తురాలు కరెన్సీ నోట్లు వెదజల్లడం వివాదాస్పదమైంది. ఇందుకు సంబంధించిన విజువల్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. దీంతో సదరు మహిళపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ పోలీసులను కోరింది. అయితే సదరు మహిళ ఎవరన్నది తెలియరాలేదు. ఆలయ గర్భగుడిలోని శివలింగానికి పక్కనే నిలబడి ఉన్న మహిళ కేదారేశ్వరుడిపై కరెన్సీ నోట్లు వెదజల్లింది. ఆ సమయంలో గర్భగుడిలో కొందరు భక్తులు కూడా ఉన్నారు. ఆలయ పురోహితులు మంత్రాలు పఠిస్తూ కనిపించారు. మహిళ అనుచితంగా ప్రవర్తిస్తున్నా అక్కడున్న వారు అడ్డుకోలేదు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పవిత్ర కేదార్ నాథ్ ఆలయ గర్భగుడిలో వీడియోలు, ఫొటోలు తీయడంపై నిషేధం ఉంది. అయినప్పటికీ ఈ వీడియో బయటకు రావడంపై శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు తాజా ఘటనపై ఆలయ కమిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన సదరు మహిళపై విచారణ జరిపించాలని రుద్రప్రయాగ్ జిల్లా మేజిస్ట్రేట్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసును కోరారు.

# విద్యారంగానికి రూ.19,093 కోట్ల కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

కొండపోచమ్మ సాగర్ నుంచి 5 టీఎంసీల గోదావరి నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారని చెప్పారు. వానాకాలం పంటల సాగుకు డోకా లేదన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.1.61 కోట్లతో నూతనంగా అభివృద్ధి చేసిన మౌలిక వసతులు, అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు అంజిరెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం

జనగామ,జూన్20 : జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా పలు పాఠశాల భవనాలను, గ్రామ పంచాయతీ భవనాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం రంగరాయగూడెంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్యతో కలిసి అంగన్‌వాడీ పాఠశాలను ప్రారంభించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.



## కల్వకోటలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ఎరువుల గోదాము ప్రారంభం



మేడిపెల్లి జూన్ 20 (ప్రజామంటలు): మండలం లోని కల్వకోట గ్రామంలో మన ఊరు మన బడి, నూతన గ్రామ పంచాయతీ భవనం, ఎరువుల గోదాం, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ మరియు క్రీడా ప్రాంగణాన్ని వేములవాడ ఎమ్మెల్యే చిన్నమనేని రమేష్ బాబు తో కలిసి ప్రారంభించిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ యాస్మిన్ భాష. వారి వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, ఎంపీపీ ఉమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య,సింగిల్ విండో ఛైర్మెన్ రవీందర్ రావు, సర్పంచ్ లు, వేంకటేశం, సురేష్, అభిలాష్, అదే హన్మక్క, లక్ష్మీరాజం, సంపత్, ఎంపీటీసీ అదే రాజన్న కో అప్షన్ మెంబెర్ షేక్ హైమద్, పార్టీ అధ్యక్షులు సత్తి రెడ్డి, శ్రీనివాస్, ముక్కెర గంగాధర్ జెడ్పి సీఈఓ రామానుజనాచార్యులు, పిఆర్ ఈఈ రెహ్మాన్, డిపిఓ దేవరాజం, డిఈఓ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా జనగామ



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాల కార్యక్రమంలో నిర్వహించిన "హరితోత్సవం" కార్యక్రమంలో హరితహారంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా జనగామను మున్సిపాలిటీ కి వరించింది. మంగళవారం హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా పోకల జమున, కమిషనర్ జె. రజిత పాల్గొని అవార్డు అందుకున్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణీపేటలో విద్యా దినోత్సవ వేడుకలు




జగిత్యాల జూన్ 20( ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణీపేట లో ఉదయము విద్యార్థులచే ప్రభాత్ బేరి నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాంబారి వైష్ణవిని, విద్యా కమిటీ చైర్పర్సన్ సంధ్య ను సత్కరించారు. విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసే పుస్తకాలు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయ బృందం జయశ్రీ, విజయలక్ష్మి, జమున, ఉమ, శ్రీనివాస్, చంద్రశేఖర్, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

## నల్ల నరసింహులు వర్ధంతి, జయంతి లను ప్రభుత్వమే నిర్వహించాలి



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): రైతాంగ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ టైగర్ అమరజీవి నల్ల నరసింహులు వర్ధంతి, జయంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, స్మారక భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని చేనేత కార్మిక సంగం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ అదనపు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జనార్దన్ మాట్లాడుతూ నల్ల నరసింహులు నాటి నిజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూస్వామ్య ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి కొరకు భుక్తి కొరకు వెట్టిచాకిరి బానిస చాకిరీ నిర్మూలన కు వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజల మాన ప్రాణాలకు తన ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన యోధుడు అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం వేసిన ఉరిశిక్ష విధించినా వెనుకడుగు వేయని యోధుడు నల్ల నరసింహులు అని ఈ ప్రాంత ప్రజల కోసం తప్పనిసరి వారి స్మారక భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నిర్మాణ బాద్యులు ఆది సాయన్న, వారి కుమార్తె చింతకింది అరుణ, బీసీనాయకులు సొప్పరి సోమయ్య, బి వెంకటేశ్వర్లు, సి.హెచ్. శంకర్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో విద్యా దినోత్సవంలో 12వ వార్డు వీవర్స్ కాలనీలో గల పాఠశాలలో జనగామ మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు జెండా ఆవిష్కరణ, పిల్లలకు యూనిఫామ్స్ అందజేత. పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు తాండ్ర నాగరాజు, వాణిశ్రీ టీచర్ ఏకాంత ఎస్ఎంసి చైర్ పర్సన్ శశికళ.

# రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్యది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): జనగామ జిల్లా బచ్చన పేట మండల పోచన్నపేట గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల చేతిలో హత్యకు గురైన రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరమర్శించారు. బచ్చన్నపేట చౌరస్తాలో ఎంపీడీవో రామకృష్ణయ్య హత్యతో సంబంధం ఉన్న ప్రతిఒక్కరికి శిక్షించాలి అని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని ఎ/1 గా ఏఫ్.ఐ.ఆర్. లో చేర్చాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ధర్నా నిర్వహించి మాట్లాడారు. భూ కబ్జాలు సెటిల్మెంట్లు చేస్తున్నారు అని ప్రశ్నిస్తే హత్య రాజకీయాలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్ల రామకృష్ణయ్య దారుణ హత్యపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని అన్నారు. రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారుమ వారి కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రోద్బలంతోనే రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్యను హత్య చేశారు అని ఎమ్మెల్యే పేరుని ఎ1 గా చేర్చి పారదర్శకం పోలీసులు అధికారులు చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నైతిక బాధ్యత వహించి గిరబోయిన అంజయ్య భార్య గిరబోయిన భాగ్యలక్ష్మిని జడ్పీ వైస్ చైర్మన్ పదవి నుండి తొలగించి జెడ్పిటిసి సభ్యత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయ కులు జిల్లెల్ల సిద్దారెడ్డి, బచ్చన పేట ఎంపీటీసీ నల్లగొని బాల కిషన్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, జనగామ జిల్లా డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, జనగామ జిల్లా నాయకులు చారబుడి దయాకర్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, జనగామ మండల నాయకులు జనగామ మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, లీగల్ సెల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, ఆలింపురం ఎంపీటీసీ మసూద్,మండల ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్, జంగిటి విద్యానాథ్, కంతం కరుణాకర్, బొట్ల నర్సింగరావు, జనగామ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ ముస్త్యల చందర్, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, కడారు ప్రవీణ్, దాసరి శేఖర్, పారుపెల్లి ప్రభాకర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, బిర్రు సత్యనారాయణ, మోటే మల్లేష్,గందమల్ల కమలకర్, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్ధన్, కొమ్మూరి యువసేన వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు, లింగాల రాజిరెడ్డి కరుణాకర్, మహిపాల్ రెడ్డి, దాసరి శ్రీకాంత్ నానిగౌడ్ పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి దయాకర్ రావు



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ వ్యాప్తంగా పలు స్కూల్స్ భవనాలను, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభిస్తూ, విద్యా దినోత్సవ వేడుకలలో పాల్గొంటు న్నారు. జనగామ జిల్లా, స్టేషన్ ఘనపుర్ మండలం రంగరాయ గూడెం లో స్టేషన్ ఘన్పూర్ శాసన సభ్యులు డాక్టర్ తాటికొండ రజయ్యతో కలిసి అంగన్ వాడీ పాఠశాలను ప్రారంభించి, విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జనగామ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం, కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభించి, విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం పెద్ద బాయి తండా గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బాలుర రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీని ప్రారంభించి, విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల హై స్కూల్ లో డిజిటల్ తరగతులు ప్రారంభించి, విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదన కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోండి



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా అందిస్తున్న ఉచిత ఇంటర్మీడియట్ విద్యను తెలంగాణ ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిఐఈఓ బైరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ, జనగామ నందు తెలంగాణ కళాశాల విద్యా దినోత్సవంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాలానికి అనుగుణంగా ఇంటర్మీడియట్ విద్యలో వస్తున్న మార్పులకు అనుకూలంగా కోర్సులు విద్యార్థులు అర్థం చేసుకోవాలని సూచించారు. ఉచిత అడ్మిషన్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్షిప్ పొందే అవకాశం ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్కారు కాలేజిలో చదివిన వారికి ఇంజనీరింగ్ విద్య ఉచితమని గమనించగలన్నారు. కళాశాలలో ఉన్న ఉత్తమ అధ్యాపకుల బోధనను, లైబ్రరీని , ల్యాబ్ లను పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని రాబోయే కాలంలో మంచి ర్యాంకును సాధించాలని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ అఫ్జల్ కోరారు. ప్రభుత్వ కళాశాలను పరిరక్షించే బాధ్యత అధ్యాపకులతో పాటు విద్యార్థులు తల్లితండ్రులదే అని సీనియర్ లెక్చరర్ వేముల శేఖర్ అన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు విద్యా దినోత్సవం సందర్భంగా కళాశాలలో గల వివిధ గ్రూప్ టాపర్స్ కి శుభాకాంక్షలు తెలిపి గ్రూప్ టాపర్స్ ని షిల్డ్ లతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, అధ్యాపకులు శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ వరుధిని, గణేష్, శ్రీనివాస్, తిరుమల్లేష్, శంకర్, ముక్తాదిర్, ప్రియదర్శిని, రేఖ, లైబ్రరీయన్ రంగన్న, ఆఫీస్ స్టాఫ్ శ్రీనివాస్, విష్ణు, పద్మ, రవి పాల్గొన్నారు.

## వర్గీకరణ సాధనే ఎజెండా..మోసాన్ని సహించేది లేదు

### స్పందించని పార్టీల రాజకీయ పునాదులను కూల్చడమే లక్ష్యంగా ఉద్యమిస్తాం



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): ఎస్.సి. వర్గీకరణ చేస్తామని చెప్పిన అన్ని పార్టీలకు మద్దతు ఇచ్చి మాదిగలు నమ్మకానికి ప్రతి రూపంగా మారితే, నమ్మిన మాదిగల్ని నట్టేట ముంచుతూ పార్టీలన్నీ నమ్మకద్రోహమే చేశాయని, ఆ నమ్మక ద్రోహాన్ని మదినదలచుకొని మోసం చేస్తున్న పాలకులకు తగిన గుణపాఠం చెప్పేందుకు మాదిగ యువత ఎస్సి వర్గీకరణ ఉద్యమాన్ని భుజాలకెత్తుకొని పోరాటాన్ని తీవ్ర తరం చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు వెలబడుతున్న ఈ కీలకదశలో జాతులకు రావాల్సిన వాటాను తేల్చుకోవాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ మండలం సముద్రాల, రాఘవపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం రాఘవపురం ఎం.ఆర్.పి.ఎస్. గ్రామ కమిటి గ్రామ అధ్యక్షులు మేడ శ్యామ్ మాదిగ, అధికార ప్రతినిధి సింగపురం శ్రీరమణ మాదిగ, ప్రధాన కార్యదర్శి మేడ తరుణ్ మాదిగ, ఉపాధ్యక్షులు ఏడవెల్లి ప్రదీప్ మాదిగ, మాదిగ, ఎడ్ల సంతోష్ మాదిగ, కార్యదర్శి గాదెపాక సందీప్ మాదిగ, సంయుక్త కార్యదర్శి గుండె జాన్ మాదిగ, సోషల్ మీడియా ఎడ్ల సుమన్ మాదిగ, కోశాధికారి గాదెపాక శ్రావణ్ మాదిగలను ఎన్నుకున్నారు. అలాగే ఎం.ఎస్.ఎఫ్. గ్రామ కమిటి అధ్యక్షులు గుర్రం సందీప్ మాదిగ, అధికార ప్రతినిధి సింగపురం సంతోష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఏడెల్లి రాహూల్ మాదిగ, ఉపాధ్యక్షులు గాదేపాక శ్రీనాథ్ మాదిగ, గుర్రపు శంకర్ మాదిగ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. మండల ఇన్చార్జి గోవిందు ఇసాక్ మాదిగ, గాదె శ్రీధర్ మాదిగ, మేడ యకస్వామి మాదిగ, గుర్రం అశోక్ మాదిగ పాల్గొన్నారు.

## నల్ల రామకృష్ణయ్య హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలి



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో ఇటీవల జరిగిన రిటైర్డ్ ఎంపీడీవో ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకృష్ణయ్య హత్యలో పాల్గొన్న హంతకులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్ హెచ్ ఆర్ సి జనగామ జిల్లా అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు చట్టాలను అనుసరించి అవినీతి అవినీతి అక్రమార్కులపై సత్యాగ్రహ పోరాటం ద్వారా ఆర్.టి.ఐ. చట్టం ద్వారా అవినీతి అక్రమాలను వెలికితీసి సమాజంలో దోషులుగా చూపిస్తుంటే తట్టుకోలేని వ్యక్తులు ఇటువంటి హత్యలను చేయించడం దుర్మార్గమని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ..... దోషులను వెంటనే అరెస్టు చేయాలని ఈ హత్యకు సూత్రధారులలైన నాయకులను ప్రజాప్రతినిధులను ఎంతటి వారైనా చట్టాల ప్రకారం శిక్షించాలని రాష్ట్ర పోలీస్ డిపార్ట్మెంట్ కు విజ్ఞప్తి వేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ నెంబర్ రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బక్క రవి, సభ్యులు గణేష్ మరియు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాల కుస్థాపూర్ లో విద్యా దినోత్సవ వేడుకలు




మల్లాపూర్ జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా తేది: 20/06/2023 మంగళవారం ప్రాథమికోన్నత పాఠశాల కుస్థాపూర్ లో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి దీనిలో భాగంగా ఉదయం ప్రభుత్వ బడుల విశేషతను తెలుపుచు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, ఆ తర్వాత పాఠశాల లో పతకాఆవిష్కరణ చేసి, వ్యాస రచన పోటీలు, పాటల పోటీలు, క్విజ్ పోటీలు,నృత్య ప్రదర్శన లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి, ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, సర్పంచ్ సరికేల లక్మి మహిపాల్ , పంచాయతీ సెక్రటరీ.మురళి ,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్,విద్యార్థుల తల్లిదండ్రులు, అతిధులు చే విద్యా రంగంలో సాధించిన అభివృద్ధి పనుల గురించి తెలియజేసి,ఆ తర్వాత విద్యా ర్థులకి పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ప్రముఖులచే అందించడం జరి గింది. అనంతరం అందరికి స్వీట్ పంపిణి చేయడం జరిగింది.

## వెంకిర్యాలలో విద్యా దినోత్సవం వేడుకలు



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ ఉద్యమ కారుల వేషధారణలో, వీరనారి చాకలి ఐలమ్మ వీరగాథ, మాదక ద్రవ్యాల నిర్మూలన స్కిట్స్ అలరించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను యస్ యం సి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో హెడ్ మాస్టర్ దూడల రమేష్, గ్రామ సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య, విద్యాకమిటి చైర్మన్ తాళ్లపల్లి అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు లలిత, విద్యారాణి, జగదాంబ, స్వరూప పాల్గొన్నారు.

## రుక్మాపూర్ లో విద్యార్థి దినోత్సవం



చొప్పదండి జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ కార్యక్రమం చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది.. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అధ్యక్షులు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి ఉద్దేశించిన కార్యక్రమమని, ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలు ఉన్నత పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు సరిపడు విద్యుదీకరణం త్రాగునీటి సరఫరా ఫర్నిచర్ పెయింటింగ్ కిచెన్ షెడ్లు కొత్త క్లాస్ రూములు డైనింగ్ హాల్స్ మరియు డిజిటల్ విద్య అమలుపరిచారని ఇట్టి పథకాన్ని మండల విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆధునికమైన పాఠశాల తరగతులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారని కావున విద్యార్థుల సంఖ్య పెరిగి నాణ్యమైన విద్య అందించుటకు వీలవుతుందని తెలియజేశారు. కార్యక్రమానికి ఎంపీడీవో స్వరూప, సర్పంచ్ చిలుక లింగయ్య, ఉప సర్పంచ్ చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి మెహతాబ్, వార్డ్ సభ్యులు ప్రధానోపాధ్యాయులు జయరాజు, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనసేనలో 50 మంది చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జనార్దన్



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన 50 మంది యువత జనసేన పార్టీలో చేరినట్లు ఆ పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణలో పవన్ కళ్యాణ్ ఒకే దఫాలో 30 నియోజకవర్గ ఇంచార్జ్ లను నియమించారన్నారు. రాయికల్ మండలంలో పార్టీ ప్రచారంలో భాగంగా మంగళవారం వెళ్లగా జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులైన యువత, మహిళలు 50 మంది వరకు జనసేనలో చేరారని జనార్దన్ పేర్కొన్నారు. పార్టీ బలోపేటమే లక్ష్యంగా పనిచేయాలని కొత్తగా చేరిన వారికి జనార్దన్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే బెక్కం జనార్దన్ ను అక్కడ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఇందులో కోరుట్ల సీనియర్ నాయకులు గంగం అజయ్, రాయికల్ మండలం లోని పార్టీ కార్య కర్తలు మల్లికార్జున్, శివ కుమార్ బాబు, సింగాని నరేష్, రాకేష్ పవన్, శ్రీను, తిరుపతి, వెంకటేష్, జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము, వీర మహిళల విభాగంమొగులోజి విజయ,సాతారంపద్మ, పొల్లం స్వప్న పాల్గొన్నారు.



కుంటి మహేందర్ పుట్టిన రోజు సందర్భంగా జనగా మ పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర మహా అన్న దానం. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థా పక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు, వెంకటేష్ మల్లే ష్, రాంబాబు, పండుగ నరేష్, లకాన్ సింగ్, ప్రభాకర్.

# ఉమ్మడి పౌరస్మృతిపై చర్చించాల్సిందే !

కులాలు మతాలు ఉండవద్దంటున్న వారే ఉమ్మడ పౌరస్మృతి అనగానే ఉలిక్కిపడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు ముందుంటారు. వారి తరవాత మైనార్టీ ముస్లం ఓట్ల భయంతో కాంగ్రెస్ తదితర పార్టీలో జతకడతాయి. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అన్న పదం రాగానే ఈ పార్టీలకు వణుకు పుడుతుంది. దేశం ఏమైనా ఫర్వాలేదు. దేశంలో ఓట్లతో లబ్ది పొందడమే వారికి కావాలి. కులాలు వద్దంటారు. మతాలన్నీ సమానమంటారు. అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అంటూ గొంతు చించుకుంటారు. చట్టం వదరకు వచ్చే సరికి కులాలు మతాల ఆధారంగా చట్టాలు ఉండాలంటారు. బిసిలకు వేరు... ఎస్సీలకు వేరు..మైనార్టీలకు వేరు..ఇలా అనేక రకాల చట్టాలు ఉండా లని కోరుకుంటున్న రాజకీయ నేతలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వస్తున్నాయి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పెరుగుతోంది. ప్రజలంతా ఒకే విధమైన చట్టానికి కట్టుబడి ఉండాల్సిందే. కులాలు, మతాల వారీగా చట్టాలను అమలు చేయడం కుదరదని గుర్తించాలి. ఒకేదేశం..ఒకే చట్టం నినాదం చట్టంగా మారితేనే..దేశంలో ఐక్యత సాధిస్తాం. కుల, మతాచారాలు వేరు. చట్టాలు వేరు. ఒకరి ఆచారాలను మరొకరు గౌరవించాల్సిందే. ఎవరి అంతర్గత ఆచారాలను కూడా విమర్శించడం లేదా తక్కువ చేయడం సరికాదు. దానికి చట్టాలకి తేడా ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వం ఒక ముసాయిదా చట్టాన్ని రూపొందించాలి. ప్రపంచం లో అనుసరిస్తున్న విధానాలు పరిశీలించాలి. రాజకీయాలతో సంబంధం లేకుండా కఠినంగా ముందుకు సాగాలి. దొంగతనాలు, దోపిడీలు, పెళ్లిళ్లు, విడాకులు వంటి విషయాల్లో చట్టాలు మానవులందరికీ ఒకే రకంగా ఉండాలి. కులానికో, మతానికో పద్ధతి అంటూ ఉండరాదు. దీనిపై ప్రజల్లో కూడా చర్చకు ఆస్కారం రావాలి. చర్చకు పెడితే ఇప్పటివరకు ఉన్న అనేక అపోహలు తొలగిపోతాయి. మోడీ సర్కార్ గత తొమ్మిది సంవత్సరాలుగా ఉమ్మడి పౌరస్మృతి గురించి చెబుతున్నా నేటికీ దానిని చట్టరూపంలోకి తీసుకురాలేదు. రాజ్యాంగబద్ధమైన నిర్ణయం ఇప్పటికీ తీసుకో లేదు. ఉమ్మడి పౌరస్మృతిని ముస్లింలు లేదా ఇతర మతం వారెవరైనా గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అసవరం కూడా లేదు. మానవులుగా మన హక్కులకు భం గం కలగ కుండా చూడాలి. ఉమ్మడి పౌరస్మృతి అనగానే ముస్లిం లను లక్ష్యంగా చేసుకున్నారని రాజకీయ పార్టీలు చేస్తున్న విమర్శలు లేదా ఆరోపణలను ప్రజలే తిప్పి కొట్టాలి. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీల తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే మతప్రాతిపదకిన దేశం విచ్ఛిన్నం అయ్యింది. ఇంకా కులాలు, ప్రాంతాలుగా, మతాలుగా దేశాన్ని విబజించాలన్న భావన నుంచి బయటపడాలి. ప్రజలంతా ఒక్కటిగా చట్టానికి లోబడే వ్యవహారాల్లో కులమతాలకు ప్రాధాన్యం ఉండరాదు. ఏ మతానికి చెందిన వారయినా ఇతర మతాల వారితో సఖ్యంగా ఉండాల్సిందే. పరస్పరం గౌరవించు కోవాల్సిందే. కులం,మతంపట్టింపులు లేనివారు కూడా దీనిని బలంగా నమ్ముతున్నారు. దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు వేరు. ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడం వేరు. ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా వారికి ప్రభుత్వ పథకాలు అందాల్సిందే. కులాల వారీగా పథకాలు అన్నది సరికాదు. ఆర్థిక వెనకబాటు కారణంగా ఏ కులమైనా..ఏ మతమైనా లబ్ది పొందాల్సిందే. ఉమ్మడి చట్టం లేకుంటే రానురాను ఇంకా కులాలు, మతాల వారిగా చట్టాలు కావాలని కోరేవారి డిమాండ్ పెరుగుతుంది. మేం ఫలాన మతం లేదా కులాల వారం కనుక..మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి కనుక మాకు చట్టం వేరుగా ఉండాలన్న డిమాండ్ వచ్చినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. హిందూమతంలోనే కులాల వారీ భిన్న ఆచారాలు, భిన్న వ్యవహారాలు ఉన్నాయి. వీరిని వర్గాలుగా గుర్తించి ప్రత్యేక చట్టాలను రూపొందించలేదం. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే అదేదో ముస్లింలకు సంబంధించిందని ఇప్పటికీ గోల చేస్తున్నారు. అక్కడి కొన్ని పార్టీలు ఇంకా 370 పునరుద్దరణ జరగాలని కోరుకుంటున్నాయి. వారికి ప్రజల బాధలు పట్టవని గుర్తించాలి. దేశంలో ఒక్కో ప్రాంతానికి ప్రత్యేక చట్టాలు ఉంటే ఎంతటి అనర్థాలకు దారితీస్తుందో కశ్మీర్ పాఠాలు చెబుతాయి. దేశం నుంచి విడివడ్డ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వేరుగా చెప్పనక్కర్లేదు. ఒక కులానికి చెందిన వారు మరో కులం, మతానికి చెందిన వారిని వివాహం చేసుకో కూడదని తీర్మానాలు చేస్తున్న పంచాయత్‌లు సాగుతూనే ఉన్నాయి. పరువు హత్యలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ సమ్మతమా అన్నది ఆలోచన చేయాలి. ఒకప్పటి సతీసహగమనాన్ని తొలగించాం. అంటరానితనాన్ని రూపుమాపం. అస్పృశ్యతను రూపుమాపుకున్నాం. ప్రపంచంలో మార్పులు వస్తున్నాయి. ఏకధృవ ప్రపంచం ఏర్పడ్డది. ఇలాంటి సందర్భంలో ప్రజలంతా ఒక్కటే అన్న భావన వచ్చింది. అయినా ఇంకా ఎవరికి వారు తమ కులాన్ని, మతాన్ని పవిత్రంగా మార్చాలని చూస్తున్న తీరు ఉపేక్షించరాదు. అందుకే చట్టాలు పటిష్టంగా ఉండాలి. కఠినంగా వాటిని అమలు చేస్తూ ఉండాలి. ఇప్పటికే రాష్ట్రాల వారీగా చట్టాలు ఉన్నాయి. వీటినీ సమీక్షించాలి. దేశవ్యాప్తంగా ఒకే చట్టం ఉండాలి. ప్రజలను ఒక్కటి చేసేలా చట్టాలు ఉండాలి. రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేయడం, బుజ్జగింపు చర్యలు తీసుకోవడం సరికాదు. ఈ అసమానతలు తొలగాలి. ఇలాంటి స్థితిలో అందరూ సమానమే, ఒకటే అనే భావనను అంగీకరించాల్సిందే. అప్పుడే దేశం ఒక్కటిగా ఉంటుంది. ఉమ్మడి పౌరస్మృతి మాత్రమే దీనికి పరిష్కారం చూపగలదు. దీనికోసం ఇంకా కాలయాపనచేయడం సరికాదు. రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకుంటూనే..దేశహితం లక్ష్యంగా ముందుకు సాగాలి. అప్పుడే దేశం అంటే మట్టి కాదోయ్. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ నానాడి బలపడగలదు. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ స్ఫూర్తి మరింత ఆదర్శం కాగలదు.

# "యాచక దశ నుండి తెలంగాణ శాసక దశకు రావాలి"

**జూన్ 21.. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి**
**"కొత్తపల్లి జయశంకర్ యాదిలో జీవిత విశేషాలు"**

తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ (ఆగష్టు 6, 1934– జూన్ 21, 2011) వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ శివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్ డీ పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్– ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పేవారు. జయశంకర్ 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు.

1934, ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట లో జయశంకర్ జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత రావు. ఆయనకు ముగ్గురు అన్న దమ్ములు, ముగ్గురు అక్క చెల్లెళ్లు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించు కోకుండా, తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి, ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలి పోయారు. బెనారస్, అలీగఢ్ విశ్వ విద్యాల యాల నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీహెచ్ డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 1979 నుంచి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్ 1991 నుంచి 1994 వరకు ఆదే యూనివర్శిటీకి ఉప కులపతిగా పని చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకునిగా 1954 లో ఫజల్ అలీ కమిషన్ కు నివేదిక ఇచ్చారు. కె.సి.ఆర్ కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశారు. తెలంగాణ లోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆ ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. "అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్నా బెర్ మర్దనా" (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి. తర్వాత మరణించాలి అని అనేవారు. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా విదేశాల్లో సైతం వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరవ లేనిది. ఆచార్య జయశంకర్



విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ, ఉద్యమం లోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించాడు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన అపర మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి, ఆచరించిన మహనీయులు. తెలంగాణ డిమాండ్ ను 1969 నుంచి నిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసిన మేధావి ఆయన. తెలంగాణ లోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గళాన్ని అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద , విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట యోధులు. "మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి..!! యాభై ఏళ్లుగా ఇదే ఆకాంక్ష.. ఇదే శ్వాస.. ఇదే లక్ష్యం... ఇదే జీవితం.. ఇందులోనే మరణం!" అని ఉద్యమాన్ని శ్వాసించిన మహెరీపాధ్యాయుడు ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్, రెండేళ్లు గొంతు క్యాన్సర్ తో బాధపడ్డారు. మీరు చేయాల్సింది మీరు చేశారు. ఈ సమయంలో నేను ఇక్కడ ఇక ఉండలేను. నేను వరంగల్ కు పోతాను. నన్ను పంపండి' అంటూ ఆయన పుట్టిన గడ్డమీద మమకారంతో వరంగల్ వచ్చారు. ఇంట్లోనే వైద్యులు ఆయనకు అన్నిరకాల వైద్యసేవలు అందించారు. 2011 జూన్ 6 మంగళవారం రోజున తెల్లవారు జాము నుంచి ఆయన పల్స్ రేట్ పడిపోవడంతో ఆక్సిజన్ అందించారు. చివరకు అదేరోజు ఉదయం 11.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమర్జెన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్ గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే, జిల్లాలో "విప్లవ విద్యార్థి ఉద్యమానికి" కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమర్జెన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి, ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తు పెట్టుకోవడం సర్వసాధారణమే కానీ, ఒక అధ్యాపకుడే తన



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని, పేరు పెట్టి పిలవడం, ఒక్క జయశంకర్ సార్ కు సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి చెప్పేవారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశ విదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ కే. సీతా రామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్.





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు..

–ఎడిటర్

# బంతిపూలు



రమ్య అనంద పురం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నది. ఆమె నిరంతరం చలాకిగా ఉండడమే కాకుండా క్లాసులో అందరికంటే బాగా చదివేది. టీచర్ చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వినేది. సెలవు రోజుల్లో ఇంటిదగ్గర అమ్మా నాన్నలకు చిన్న చిన్న పనులు చేస్తూ సహాయపడేది. అందరి చేత "రమ్య మంచి అమ్మాయి " అని పేరు తెచ్చుకుంది.

ఒక రోజున పాఠశాలలో వాసంతి టీచర్ చెప్పిన "మొక్కల పెంపకం" పాఠ్యాంశం రమ్య మనసులో నిలిచింది. మొక్కలు పెంచడం వల్ల ప్రకృతి అందంగా ఉండడమే కాకుండా పర్యావరణం నశించకుండా మానవాళికి ఎంతో మేలు చేస్తుందని రమ్య గ్రహించింది. ఖాళీగా ఉన్న సమయంలో ఇంటి వద్దనే కాకుండా బడిలో కూడా చిన్న చిన్న మొక్కలు నాటడం మొదలుపెట్టింది. అవి కొద్ది కాలానికే పెరిగి నీడనివ్వడమే కాకుండా పచ్చటి అహ్లాదకరమైన ఆనందాన్నిచ్చాయి. అందరూ రమ్యను మెచ్చుకున్నారు. అందరి ప్రోత్సాహంతో రమ్య మరింత ముందు సాగింది.

ఒకరోజు ఆమె పుట్టిన రోజు సందర్భంగా ఇంటి వద్ద బంతిపూల మొక్కలు నాటింది. ప్రతిరోజు నీళ్లు పోస్తూ వాటి సంరక్షణ చేపట్టింది. అనతికాలంలోనే రంగురంగుల బంతిపూలు పూశాయి. వాటిని చూసిన రమ్య మస్తుగా ముచ్చట పడింది. తురక బంతి, బియ్యం బంతి వంటి రకరకాల బంతిపూలు తీరొక్క రంగుల్లో దర్శనమిచ్చాయి.

నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా రమ్య తన ఇంటిలో పూసిన బంతిపూలను తెంపి పొద్దు పొద్దుగాలనే స్కూలుకు తీసుకువెళ్ళింది. తన స్నేహితులు, వాచ్ మెన్ సహాయంతో దండలు గుచ్చి తరగతి దర్వాజలకు కట్టింది. మిగిలిన కొన్ని కుల్ల పూలతో పాఠశాల గేటును కూడా అలంకరింపజేసింది. ఎన్నడు లేని విధంగా బంతిపూల అలంకరణతో పాఠశాలకు మంచి శోభ వచ్చింది. పాఠశాలకు చేరుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు బంతిపూల అలంకరణ చూసి ఎంతో సంతోషపడ్డారు. దీనంతటికీ రమ్య అనే విద్యార్థి కారణమని తెలుసుకున్నారు. ఆరోజు బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రమ్య మంచితనం గురించి అందరూ మాట్లాడారు. రమ్య లాగా ప్రతి ఒక్కరూ అలా చేస్తే పర్యావరణం పది కాలాలపాటు పచ్చగా ఉంటుందని మెచ్చుకున్నారు. స్టేజి మీదికీ రమ్యను పిలిచి బహుమతి ఇవ్వడమే కాకుండా నగదు కూడా అందజేశారు. ఈ సందర్భంగా రమ్యను మాట్లాడవలసిందిగా ప్రధానోపాధ్యాయులు కోరారు.

రమ్య తెగ మురిసిపోతూ... "రంగురంగుల బంతిపూలు మా పెరట్లో పెంచడం వల్ల అవి విరిగబుశాయి. బంతిపూలను చూస్తే నా మనసు ఎంతో ప్రశాంతంగా ఉంది. మొక్కల పెంపకము గురించి తెలియజేస్తూ టీచర్ బంతిపూల గురించి చెప్పిన అంశాలను దృష్టిలో పెట్టుకొని ఇంటిదగ్గర పెంచాను. అవి ఇలా ఎన్నో పూలు పూశాయి. అవి అన్ని తెచ్చి స్కూల్లో అలంకరణ చేయడం జరిగింది. పాఠశాలలో చదివే అందరం కనీసం బర్త్ డే సందర్భంగానైనా చాక్లెట్లు పంచకుండా పూల మొక్కలు నాటాలని కోరింది. బంతిపూలు ఎంతో అందంగా కనిపిస్తాయని, బంతిపూల వల్ల క్రిమి కీటకాల వంటి సూక్ష్మజీవులు లోపలికి రావని రమ్య మాట్లాడుతూ చెప్పింది". రమ్య చెప్పిన మాటలకు సమావేశ స్థలి చప్పట్లతో మారుమోగిపోయింది. సమావేశం ముగియగానే అందరూ సంతోషంగా వెళ్లిపోయారు.

కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

# వానాకాలంలో ఎండాకాలం

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) :కాలం కాని కాలం దాపురించింది. రుతుపవనాలు ప్రవేశించి పక్షం రోజులు దాటినా ఇంకా ఎండలు మళ్లీ దంచికొడుతున్నాయి. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కపోత ఆందోళనకు గురి చేస్తోంది. వేడిగాలులతో జనం విలవిలలాడుతున్నారు. సాయంత్రం వేళలో అక్కడక్కడా చిరుజల్లులు పడినా ఆ తర్వాత భరించలేని ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీంతో కరెంట్ వినియోగం కూడా పెరుగుతోంది. ఎసిలు లేనిదే పట్టణ ప్రజలు ఉండలేకపోతున్నారు. ఆంధ్రాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఉభయగోదావరి జిల్లాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. అక్కడ మధ్యాహ్నం వేళలో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. కొన్ని జిల్లాలో విత్తిన పత్తిగింజలు మొలకెత్తాయి. ఆ తర్వాత ఆశించిన మేర వానలు లేకపోవడంతో పత్తి మొలకలు వాడిపోతున్నాయి. జూన్ రెండు లేదా మూడో వారంలో వర్షాలు కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు వరుణుడు కరుణించలేదు. వర్షాకాలం ప్రవేశించినప్పటికీ ఎండకాలం తలపిస్తుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రైతులు దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నప్పటికీ ఎండల తీవ్రత ధాటికి చేన్లు పొడిబారి పోయాయి. వర్షం పడితే కానీ దున్ని విత్తనాలు నాటుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎండల తీవ్రతకు జనం ఉక్కపోతతో ఆగమాగం అవుతున్నారు. అప్పుడప్పుడు వాతావరణంలో మార్పు చోటుచేసుకుని చల్లబడుతున్నప్పటికీ రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటున్నాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. పూర్తిస్థాయి వర్షాలు పడే వరకు రైతులు తొందర పడకుండా విత్తనాలు నాటొద్దని అధికారులు సూచించారు.

అయినప్పటికీ కొన్నిచోట్ల రైతులు విత్తనాలు నాటుకుంటున్నారు. ఇప్పటికీ ఆశించిన మేర వానలు పడలేదు. రెండు రోజుల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# జగన్నాథ రథయాత్రజగన్నాథ

## పూరీ జగన్నాథ ఆలయ విశిష్టతే వేరు

భువనేశ్వర్,జూన్20 : భారతీయ సంస్కృతిలో అదో అద్భుతం. పౌరాణిక– చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం. అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ ఏమిటి? మన సంస్కృతీ– సంప్రదాయాలకూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర– సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు..వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్ కి విశిష్ట స్థానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది. 17వ శక్తి పీఠంగా ఇక్కడి విమలాదేవి పూజలందుకుంటోంది. శివకేశవ తత్వానికి ప్రతీక. వైష్ణవ శక్తికి కేంద్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోన్న వైభవ క్షేత్రం పూరీ. ప్రతి హిందువూ తన జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించి తీరాలనుకునే ఒకానొక దివ్యధామం. చార్ ధామ్ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైంది. జగన్నాథ రథయాత్ర విశేషాల సమాహారం. అందులో ప్రతిదానికీ ఓ వైశిష్ట్యం వుంది. రథయాత్రలో జగన్నాథుని రథాన్ని 'నంది ఘోష్' గా వ్యవహరిస్తారు. ఎరుపు, పసుపు రంగులతో చేయబడిన దివ్య వస్త్రాలతో అలంకరించబడిన ఈ రథం 45 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. దీనికి పదహారు చక్రాలుంటాయి. బలభద్రుడి రథాన్ని 'తాళ్‌ధ్వజ్' పేరుతో పిలుస్తారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న దివ్య వస్త్రాలతో దీన్ని అలంకరిస్తారు. దీని ఎత్తు 44 అడుగులు. తాళ ధ్వజ్ కు 14 చక్రాలు ఉంటాయి. అదేవిధంగా సుభద్రాదేవి రథాన్ని 'దర్ప దళన' అంటారు. ఈ రథానికి 12 చక్రాలుంటాయి. జగన్నాథు డు ఎన్ని ఆటంకాలనైనా దాటుకుని తన భక్తజనాన్ని కలుసుకోడానికి పెద్ద పెద్ద చక్రాలను రథానికి పూన్చుకుని అంగరంగ వైభవంగా వస్తాడు. అందుకే వాటికి 'జగన్నాథ రథచక్రాల్' అన్న పేరొచ్చింది. పూరీ జగన్నాథ ఆలయ గోపురపు అంచు మీద.. సుదర్శన చక్రం దర్శనమిస్తుంది. ఇది నారాయణ రూపంలో నాలుగోది. దీనిపై ఒక పసుపు జెండా ఎగురుతూ కనిపిస్తుంది. దీనిలోని ఎరుపు గుర్తు జగాన్నాథుడు ఆలయంలోనే వున్నాడని సూచిస్తుందని



భావిస్తారు. పూరీ ఎంతటి ప్రసిద్ధ క్షేత్రమంటే, ఇప్పటి వరకూ ప్రతి హైందవ మతాచార్యుడూ ఈ క్షేత్ర దర్శనం చేశారు. ఒక్క మాధ వాచార్యులు తప్ప.. ఈ క్షేత్రాన్ని ప్రముఖ ఆచార్యులందరూ దర్శించారు. ఆదిశంకరాచార్యులు ఇక్కడ గోవర్ధన మఠాన్ని స్థాపించారు. అలాగే రామానుజాచార్య, నింబర్కాచార్యలతో పాటు గుడియ వైష్ణవ మతానికి చెందిన అనేక మఠాలను ఇక్కడ చూడవచ్చు. శ్రీపాద వల్లభాచార్య కూడా పూరీని సందర్శించి నప్పుడు.. ఇక్కడ తన భైఠకాన్ని ఏర్పరుచుకున్నారు. గురునానక్, కబీర్, తులసీదాస్ లు కూడా ఈ స్థలాన్ని దర్శించిన ఆధారాలున్నాయి.

ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
నిర్భయంగా ప్రజా సమస్యలను రాయగలరా?
ప్రజల సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా రాయగలనని అనుకొంటే, మీ రచనలకు మేము వేదిక కల్పిస్తాం. మామూలు విలేఖరిగా కాకుండా, ప్రజల వైపు నిలబడగల యువకులకు ఇదే మా ఆహ్వానం. మీ గురించి కింది నంబర్లకు వాట్సాప్ చేయండి.
మేము కోరుకొనే పట్టణాలు, మండలాలు :
1.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో : -
1. మెటుపల్లి 2. కరీంనగర్, 3. పెద్దపల్లి, 4. గోదావరిఖని, 5. సిరిసిల్ల, 6. వేములవాడ, 7. హుజూరాబాద్,
2.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో :
1.నిజామాబాద్ టౌన్, 2. నిజామాబాద్, రూరల్, 3. కామారెడ్డి, 4. ఆర్మూర్, 5. బోధన, 6. బాన్సువాడ,
సంప్రదించాల్సిన ఫోన్ నం. 8106184733, [illegible]

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఈత తాటి వనం

## పరిశీలించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): రూరల్ మండల చల్ గల్ గ్రామంలో మూడు రోజుల క్రితం ఈత తాటి వనం అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా ఈత తాటి వనాన్ని పరిశీలించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ నిధుల నుండి రెండు బోర్ మోటార్ లు నిదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. అనంతరం గ్రామంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి 4 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఈత తాటి వనం అగ్ని ప్రమాదంలో దగ్ధం కావడం చాలా బాధాకరం అన్నారు. పురాతన కాలం నుండి ఈత తాటి కల్లు ఆరోగ్యానికి మంచిది. తెలంగాణ రాష్ట్రంలో గౌడ కుల వృత్తికి ప్రభుత్వం కృషి. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మరణించిన గౌడ కులస్తులకు, ప్రమాదంలో గాయపడ్డ వారికి 12 .5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. రాష్ట్రములో 4 కోట్ల ఈత తాటి మొక్కలు నాటామని, 4 లక్షల ఈత తాటి మొక్కలు జగిత్యాల నియోజకవర్గములో నాటడం జరిగింది అని అన్నారు. నేడు గౌడన్నలకి 50 ఎండ్లకే 2 వేల పెన్షన్ ఇస్తున్నాం అని దేశం లో ఎక్కడా లేదని అన్నారు. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులకు, ఈతవనం లో చెత్తను తొలగించే అవకాశం ఉండేదని కొంత వరకు ప్రమాదాలు నివారించే అవకాశం ఉందని అన్నారు. ఉపాధి హామి లో 10 వేల పని దినాలు ఉంటే కేంద్రం తగ్గించడం బాధాకరం అన్నారు. గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ నర్సరీల్లో ఉన్న ఈత తాటి మొక్కల్ని వర్షాలు పడగానే ప్రమాదం సంభవించి చెట్లు కోల్పోయిన చోట నాటాలని అన్నారు. సంఘం భవనానికి 4 లక్షలు మంజూరు పత్రం ఇచ్చారు.

# దుబాయిలో గుండెపోటుతో యువకుని మృతి

### ఎల్లారెడ్డిపేట లో విషాదం



ఎల్లారెడ్డిపేట జూన్ 20 (ప్రజామంటలు): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శివయ్య గారి నవీన్ (29) దుబాయిలో గుండెపోటుతో మరణించాడు. మృతుడు గత సంవత్సరం వివాహం చేసుకొని తన భార్య తో దుబాయ్ కి తీసుకెళ్లాడు. మృతుని మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఉన్న ఒక్క కొడుకు దుబాయిలో మృతి చెందడంతో తండ్రి నర్సయ్య, తల్లి నర్సవ్వ రోదనలు మిన్నంటాయి. మృతుని మిత్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎల్లారెడ్డిపేటలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

# జెడ్పిహెచ్ఎస్ రంగాపూర్ లో విద్యా దినోత్సవ వేడుకలు




మొగుళ్లపల్లి జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని జడ్పిహెచ్ఎస్ రంగాపురం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు హాజరై మాట్లాడుతూ, పిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు కావలసిన సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించారు. పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రఘు, శర్మ, అనిత, మాధవి, పద్మ, మార్కండేయ గ్రామ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యా దినోత్సవ ర్యాలీలో అపశృతి

- ట్రాక్టర్ కిందపడి బాలుడు "ధనుష్" మృతి
- వీధి కుక్కలు వెంట పడగా తప్పించుకునే క్రమంలో ప్రమాదం
- చదువు చెప్పాల్సిన తరుణంలో ఈ ర్యాలీ లు ఏంటని గ్రామస్తుల ఆగ్రహం



హనుమకొండ జూన్ 20 (ప్రజామంటలు): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న విద్యా దినోత్సవ ర్యాలీలో అపశృతి చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం జయపాల్ - స్వప్న దంపతుల కొడుకు ధనుష్ (11) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం విద్యా దినోత్సవ ర్యాలీ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తుండగా, ర్యాలీ మధ్య లోనే తనకు ఆకలేస్తుందని దారిలో ఉన్న బేకరీలోకి వెళ్లి బిస్కెట్ ప్యాకెట్ తీసుకొని తిరిగి వస్తుండగా వీధి కుక్కలు వెంటపడడంతో భయంతో పరుగెత్తుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి మృతి అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాయ చాయలు అలముకున్నాయి. జరిగిన సంఘటనతో చదువు చెప్పాల్సిన క్రమంలో ఈ ర్యాలీ లు ఏంటని కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గ్రంథాలయం ప్రారంభించిన

# ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్, గ్రంథాలయ చైర్మన్



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): రూరల్ మండల చల్ గల్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం పైన మినీ లైబ్రరీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ ఛైర్మన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, అదనపు కలెక్టర్ మంద మకరందు, చల్ గల్ ప్రభుత్వ పాఠశాలలో చదివి 9.8 జిపిఏ సాధించిన సానియా జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో జిల్లాలో టాపర్ గా నిలవగా శాలువాతో సత్కరించి అభినందించారు. చల్ గల్ గ్రామంలో పల్లె దవాఖాన ను పరిశీలించిన ఎమ్మెల్యే,జెడ్పీ ఛైర్మెన్. స్థానిక వైద్యులు ఆలస్యంగా విధుల్లోకి రావడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగ నర్సు రాజన్న, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, రైతు బందు మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, ఎంపిడిఓ రాజేశ్వరి, యంపిఓ రవిబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు పుదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముస్కెమ్ పోశమల్లు, ఏఎంసి డైరెక్టర్ పులిశెట్టి శ్రీనివాస్, సింగమ్ రంజిత్, చెట్లపెల్లి గంగారెడ్డి, ముత్తన్న, పెరుమండ్ల, కొప్పు మహేష్, సోహెల్, శేఖర్, చందు, గంగారాం, వెంకటేష్, తడగొండ కిషన్, యాళ్ల మహేష్, కోరుట్ల శేఖర్, బడుగు రాకేష్, తిరుపతి, కోరుట్ల గంగాధర్, తోట గంగ రాజం, చిట్యాల లక్ష్మణ్, గంగారాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ వెంటే నేనుంటా..

- గీతకార్మికులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా
- గీత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు
- చల్ గల్ లో బావి, పైప్ లైన్ కోసం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భూమి పూజ



జగిత్యాల రూరల్ జూన్ 20 (ప్రజామంటలు): మండలం చల్ గల్ గ్రామంలో ఈ నెల 16న ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతి అయిన ఈత వనంలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి బావి, పైపు లైన్ల ఏర్పాటు కోసం రు. 5 లక్షల సీడీపీ నిధులు మంజూరు చేసి, కొబ్బరి కాయ కొట్టి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గీతా కార్మికులు జీవన్ రెడ్డి కి అభిమానంతో కల్లు పోసి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయిన గీతా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అగ్ని ప్రమాదంలో చెట్లు కాలిపోయి, ఉపాధి కోల్పోయిన గీతా కార్మికులకు పరిహారం అందించి, గీతా కార్మిక వృత్తికి భరోసా కల్పించాలని డిమండ్ చేశారు. ఎక్సైజ్ మంత్రిగా పనిచేసిన కాలంలో నుండి గీతా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, వారి వెంటే ఉంటున్నానని అన్నారు. కల్లు గీచే వారికే హక్కులు కల్పించామని అన్నారు. గీత కార్మికుల సహకార సంఘాలను ఏర్పాటు చేసి, గీత కార్మికుల ఉపాధికి భరోసా కల్పించామన్నారు. గీత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు. మీకు అండగా నేను ఉంటా అంటూ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముక్కెర మారుతి (అధ్యక్షుడు), నేరెళ్ల ఎల్లా గౌడ్, గాజర్ల, శంకర్, గాజర్ల అంజన్న, గాజర్ల బుచన్న, పెండం అనిల్, గుర్రం,మల్లేశం, కాసారపు మల్లయ్య, మనోజ్, నందన్న, సల్లూరి శివ, తిరుపతి, జలెందెర్ గౌడ్, నీరటి గంగన్న ఒగులపు వెంకట్ రెడ్డి, తిరుపతి, మల్యాల మోహన్, పడాల నరేష్, చిన్నకోల సురేష్, కొప్పు నర్సారెడ్డి, దాసరి సతీష్, నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ కు ఏర్పాట్లు చేయాలి

### మున్సిపల్ కమిషనర్ కు ఖుతుబోద్దిన్ పాషా వినతి



మెట్ పల్లి జూన్ 20 (ప్రజామంటలు): బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని పలు మజీద్ లు, ఈద్గా, కబ్రాస్తాన్ వద్ద ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు.పండగా సందర్భంగా మసీదులలో నమాజ్, కుర్బానీ కార్యక్రమం ఉంటుందని మసీదు, కబ్రాస్తాన్ పరిసరాలను శుభ్రం చేసి మసీదుల ముందు ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేయించాలని. ఈద్గా వద్ద బక్రీద్ నమాజ్ కు ఏర్పాట్లు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా అధ్యక్షులు మొహమ్మద్ షకీల్, మర్కజే ఇంతజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ ఉపాధ్యక్షులు సమియోద్దీన్ సల్మాన్, సాదక్ హుస్సేన్, ఈద్గా కమిటీ సభ్యులు రహీముద్దీన్, మదర్ ఫెరోస్ తదితరులు పాల్గొన్నారు.

# 22 తారీకు నుండి మహాజన సంపర్క్ యోజన



నర్మెట్ట జూన్ 20 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో మహాజన సంపర్క్ యోజన కార్యక్రమంలో భాగంగా రాబోయే పది రోజులలో జరిగే కార్యక్రమాల గురించి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బెజడి బీరప్ప హాజరయ్యారు. అనంతరం బెజడి బీరప్ప మాట్లాడుతూ.... 21వ తారీకు రోజున ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని శక్తి కేంద్రాలలో యోగ ఉత్సవాన్ని నిర్వహించుకోవాలని అన్నారు. 22 తారీకు నుండి మహాజన్ సంపర్క్ యోజనలో భాగంగా మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనపై కరపత్రాలను మరియు స్టిక్కర్లను అతికించి నరేంద్ర మోడీ పాలన ఔన్నత్యం గురించి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుక్కం అనిల్ కుమార్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, మండల కార్యదర్శి ధరావత్ వినోద్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజబోయిన శ్రీనివాస్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, భూత్ అధ్యక్షులు ప్రభాకర్, చెవుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు, ఘనంగా విద్యా దినోత్సవం



కొడిమ్యాల జూన్ 20 (ప్రజామంటలు): కొడిమ్యాల మండలం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ రాం సాగర్ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జెండా అవిష్కరణ వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ప్ర.ఉ. టి. అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పి. కృష్ణారావు, యం.పి.టి.సి. డి. జగన్ మోహన్ రెడ్డి, నాయకులు యన్. గంగా రావు, యస్.యం.సి. ఛైర్మన్ యల్. సుజాత పాల్గొన్నారు. జెండా అవిష్కరణ అనంతరం విద్యార్థి నీ విద్యార్థులు బతుకమ్మలతో, నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్ర.ఉ. అంజయ్య నివేదిక ను చదివి వినిపించారు. కృష్ణా రావు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చించాలని ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు చక్కని విలువలతో కూడిన విద్యాన అందిస్తారని అన్నారు. ప్రభుత్వ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం నూతన పార్య పుస్తకాలు డ్రెస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ప్రవీన్ కుమార్, ఉపాధ్యాయులు పరిమళ, రామ్మోహన్, అనిత, నాగరాజు, బోమ్మ సురేష్, మునీందర్, ఎస్ఎంసి సభ్యులు, పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

### బెజడి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ కిట్ల పంపిణీ



నర్మెట్ట జూన్ 20 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధారవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట లోని మాన్సింగ్ తండా, రామ చంద్రు తండా మరియు కొత్త తండా యువకులకు భారతీయ జనతా పార్టీ జనగాం జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప బేజాడి ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు క్రికెట్ మరియు వాలీబాల్ కిట్ అందించడం జరిగింది. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీరప్ప మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో క్రీడల్లో యువత రాణించినప్పుడే దేశం ముందుకు వెళుతుందని అన్నారు. క్రీడలు యువతకు శారీరకంగా మరియు మానసికంగా ఎంతగానో దోహద పడతాయన్నారు, అనంతరం యువకులు మాట్లాడుతూ.... బేజాడి బీరప్ప కి, మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ మరియు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆఫ్జల్, మండల కార్యదర్శి ధరావత్ వినోద్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు భాస్కర్, కిసాన్, మోర్చా మండల ప్రధాన కార్యదర్శి భుక్య కిషన్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోత్ నాగేష్, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసం



మల్లాపూర్ జూన్ 20 (ప్రజా మంటలు): మల్లాపూర్ మండలములోని ముత్యంపేటలో మంగళవారం అంగన్వాడి పాఠశాల చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. మూడు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడి పాఠశాలకు పంపించాలని సర్పంచ్ బొల్లం కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నరసయ్య, సిఆర్పి దేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోబిన్, అంగన్వాడి టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి, విద్యా కమిటీ చైర్మన్ రోడ్ శ్రీనివాస్ యాదవ్, కుక్కదువ్వ నరసయ్య, కారోబార్ శటగోప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీ లోకి చేరికలు



పార్టీలోకి ఆహ్వానించిన డా. భోగ శ్రావణి

జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): పట్టణానికి మంచి నీళ్ల బావి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బండపెల్లి మల్లీశ్వరి మరియు మహిళలు పెద్దఎత్తున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ఆధ్వర్యంలో భారతీయ జనత పార్టీ లో చేరడం జరిగింది. భోగ శ్రావణి మాట్లాడుతూ.... దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిన మహిళ సోదరిమణులకు మరియు సోదరులకు బీజేపీ కండువా కప్పి సాధారంగా స్వాగతం పలకడం జరిగింది. మరియు ఈ వలసలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నుండి బిజెపికి లోకి పెద్ద ఎత్తున కొనసాగుతాయని రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం మరియు జగిత్యాల్లో బీజేపీ జెండా ఎగరవేయడం కాయం,మరియు మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ బిజెపి మాత్రమే రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. బిజెపి లో చేరిన వారిలో బండపల్లి మల్లేశ్వరి, బండపల్లి లక్ష్మి, గట్టిపెల్లి పద్మ, గౌతమి, అనుశ్రీ, మల్లేశ్వరి, మంజుల, అమ్మాయి, బొల్లారం రజిత, బొల్లారం రాజనర్సు, బొల్లారం గంగజల, వేల్పుల లక్ష్మి, బొల్లారం ప్రియా, జుట్టు వాణిశ్రీ, మునుగురి అశ్విని, రాజేష్, అభిషేక్, రఘు పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని.అనిల్ కుమార్, పట్టణ జనరల్ సెక్రెటరీ సిరికొండ.రాజన్న, బి జె వై ఎం ఉపాధ్యక్షులు మెరుగు.ఉమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క జీవన్, ఎక్కలదేవి మల్లేశం, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్




హనుమకొండ జూన్ 20 (ప్రజామంటలు): జిల్లాలో పోలీసు అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి ఏం. జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాస్క్ ఫోర్సు, దేవరుప్పుల పోలీసులు, వ్యవసాయశాఖ విభాగం అధికారులతో కలిసి సంయుక్తంగా అరెస్టు చేసి వారి నుండి ఒక లక్ష మూడు వేల ఐదు వందల యాభై రూపాయల విలువ గల 40 కిలోల నకిలీ విడి విత్తనాలు, బుల్లెట్ -5%+% రకానికి చెందిన 23 నకిలీ పత్తి విత్తనాల పాకెట్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యారమంచు హనుమంత రావు ఎలామందల గ్రామము, నర్సరావపేట మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఐనాంపాడి రంజిత్, కోయవారిపాలెం గ్రామము, పత్తిపడు మండలం, గుంటూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చెందిన వారుగా తెలిపారు. మరియూ పరారీలో ఉన్న నిందితుడు కోటేశ్వర రావు (గుంటూర్), కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి ఏం. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం ఉదయం నకిలీ విత్తనాలు సరఫరా అవుతన్నాయి అనే విశ్వసనీయ సమాచారంతో దేవరుప్పుల బస్ స్టేజ్ వద్ద టాస్క్ ఫోర్స్, దేవరుప్పుల పోలీసులు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు రెండు మూటలతో కనిపించడంతో, వాటిని తనిఖీ చేసి, వారి నుండి ఒక లక్ష మూడు వేల ఐదు వందల యాభై రూపాయల విలువ గల నకిలీ పత్తి విత్తనాల పాక్కెట్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యల నిమిత్తం దేవరుప్పుల పోలీసులకి అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్ స్పెక్టర్లు కె. శ్రీనివాసరావు, కె. జనార్ధన్ రెడ్డి, సత్యనారాయణ, రాంబాబు, ఎస్సైలు దేవేందర్, శరత్ కుమార్, లవన్ కుమార్, రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని అభినందించారు.

## పేదల ఇండ్లకు పట్టాలు ఇప్పించాలి

### ఇండ్ల స్థలాల పోరాట కమిటీచే తహసీల్దార్ కు వినతి పత్రం



కోరుట్ల టౌన్ జూన్ 20 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణంలోని సర్వే నం 923లో గల భూమి గురించి గత కొన్ని రోజులుగా తెలంగాణ ప్రజల పోరాట వేదిక ఆధ్వర్యంలో పోరాటం చేస్తన్న విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే వేదిక సభ్యులు, ప్రజలు ర్యాలీగా వెళ్లి కోరుట్ల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో కోరుట్ల పట్టణం లోని సర్వే నం 923సంగెం రోడ్డు వద్ద గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇంటి స్థలాలకు హద్దులు నిర్ణయించి కరెంట్, నీటి సదుపాయాలు కల్పించి వారికి పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పోరాట కమిటీ కన్వీనర్ గుమ్మడి రమేష్, తిరుపతి నాయక్, రజియా సుల్తానా, నాగరాజు, పోచన్న, యశోద, మమత, పేద ప్రజలు పాల్గొన్నారు.

## వర్షకొండ లో తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ తరగతులను గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, ఎంపీటీసీ పోనకంటి వెంకట్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కార్పొరేట్ స్కూల్స్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుంది అనడానికి ఈ డిజిటల్ తరగతి గదులే నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణి చెయ్యడం జరిగింది. పూర్వ విద్యార్థి మధుర అన్వేష్ 2500/-రూ ల విలువ గల ఎలక్ట్రానిక్ బెల్ ను పాఠశాలకు అందించినట్టు ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డ్ మెంబర్ రమేష్, కమిటీ సభ్యులు గోదావరి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులు నిరుపేదలకు వరం



సైదాపూర్ జూన్ 20 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామంలో సైదాపూర్- ప్రభుత్వ బడులు నిరుపేద విద్యార్థులకు వరం అని ఆకునూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిల్లప అనురాధ అన్నారు. మండలం లోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ సందర్భంగా విద్యారాలి నిర్వహించారు పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మాధ్యమంలో నాణ్యమైన విద్య బోధిస్తున్నామని అన్నారు చదువుతో పాటు పాఠశాలలో వాలీబాల్ లాంటి క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వేసవికాలంలో జిల్లా స్థాయి వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని మా పాఠశాలలో పీఈటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు. చాలామంది విద్యార్థులు వాలీబాల్ ఆటను నేర్చుకున్నారని అన్నారు. ఆకునూర్ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు మా పాఠశాలలో చేరి విద్యనభ్యసించాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామని తల్లిదండ్రులు ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సుధాకర్, హన్మండ్ల భాస్కర్, గోదారి సమ్మయ్య, గూడూరి రవీందర్ రెడ్డి, కోట సమ్మయ్య, రాజు, భక్తు రాజకుమార్, విజయ్ కుమార్, స్వర్ణలత అంబు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విద్య దినోత్సవ వేడుకలు





ఇబ్రహీంపట్నం జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ లో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు బోనాలు, బతుకమ్మలు, వివిధ తెలంగాణ పోరాట యోధుల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది మరియు పాఠశాలలో యూనిఫామ్, బుక్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లతా సత్యనారాయణ, ఎంపీటీసీ తిమ్మల రాములు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో మంత్రి ఈశ్వర్‌ను ప్రజలు ముక్కు భూమికి రాపిస్తారు

- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ
- 22 న దశాబ్ద దగా పేరుతో ప్రదర్శన
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఈనెల 22న దశాబ్ద దగా పేరుతో ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళ వారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమ ఆకాంక్ష లతో తెలంగాణ ఏర్పడింది. మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పుల ఉబిలోకి నెట్టారు. రు.5 లక్షల కోట్ల అప్పులు చేసి, పుట్ట బోయే ప్రతి బిడ్డ పై 1.25 లక్షల భారం మోపారు. దశాబ్ద కాలంలో టిఆర్ఎస్ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, దశాబ్ద ఉత్సవాల్లో అధికార దుర్వినియోగం చేసిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా నినాదంతో ఈ నెల 22 న ప్రదర్శన చేపడుతున్నాం. ఏయే రంగంలో ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందో ఆ రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం.దళిత బంధు ప్రచారంగా మారింది. దళితులకు విద్యా, వైద్య తో పాటు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని రాజ్యాంగంలో పేర్కొన్న దళితులకు కేటాయించిన నిధులు వెచ్చించకుండ క్యారీ ఫార్వర్డ్ చేస్తూ దళితులను మభ్య పెడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించింది విద్యార్థులు, నిరుద్యోగులు అందరికీ సమానంగా విద్య అందిస్తామని ఆంగ్ల మాధ్యమంలో ఉచిత నిర్బంద విద్య నినాదం ఏమైంది. రాష్ట్రంలో 30 వేల టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయి. టెట్ నిర్వహించి ఏడాది గడుస్తుంది.. ఒక్క టీచర్ పోస్టు ఐనా భర్తీ చేశారా. గతంలో విద్యా వాలంటీర్ తో బోధన కొనసాగింది. ప్రస్తుతం టీచర్లు లేకపోవడంతో దేవుడి పై భారం వేసి పాఠశాల విద్య సాగుతోంది. మన ఊరు మన బడి ప్రాథమిక విద్య బోధనలో తెలంగాణ 25 స్థానానికి పడిపోయింది. జగిత్యాల పట్టణానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎన్ని నిధులు సమకుర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎందుకీ ఆర్భాటాలు విమర్శలు చేయడం. నిత్యం గత పాలకులు ఏం చేశారంటూ విమర్శించడం కాదు. వాస్తవాలను గ్రహించాలి అని హితవు పలికారు. గత పాలకులతోనే జగిత్యాల కు గుర్తింపు వచ్చింది. ధాన్యం సేకరణ చేపట్టింది. కాంగ్రెస్ ఉచిత విద్యుత్ ప్రారంభించింది. శాతవాహన యూనివర్సిటీ, అగ్రి కల్చర్ కాలేజ్, వెటర్నరీ, ఇంజనీరింగ్ కాలేజ్ వంటివి ఏర్పాటు చేయడం తో ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు వచ్చింది. వాస్తవాలను వక్రీకరించి, ఆర్భాటాలు ఎందుకు అని నిలదీశారు. ఉమ్మడి కరీంనగర్ కు అన్నం పెడుతుంది శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్. ఆనాడు ఉచిత విద్యుత్ 9 గంటలు ఇచ్చాం. ఇప్పుడు 12 గంటలు ఇస్తున్నారు. 2022-23 లో 24 గంటలు విద్యుత్ సరాఫరా చేసిన ట్రాన్స్ఫార్మర్ ఉంటే ఎన్నికల్లో పోటీ చేయను. దశాబ్ది ఉత్సవాల్లో నెపంతో టీఆర్ఎస్ వైఫల్యాలను నిజ రూపాన్ని తెలిపేందుకు కాంగ్రెస్ అధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో 22 న ఇందిరా గాంధీ విగ్రహం నుండి ప్రదర్శన చేపడుతాం. ప్రభుత్వం కండ్లు తెరిచేలా వేలాది మంది పాల్గొనాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు. ధర్మపురికి తాగు నీరు అందించింది కాంగ్రెస్ అని మంత్రి ఈశ్వర్ తెలుసుకోవాలి.

### ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామంలో మేం ఓట్లు అడుగుతాం... డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన గ్రామాల్లో మీరు ఓట్లు అడుగుండ్రి

అని సవాలు విసిరారు. వృద్దులకు 2000 ప్రతిపాదించింది కాంగ్రెస్. ఆనాడు రు. 2000 పెన్షన్ ఎలా ఇస్తారు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి పథకానికి ఆధారం బాలిక సంరక్షణ పథకం. కాంగ్రెస్ ఇచ్చిన వడ్డీ రాయితీ రద్దు చేసి, రైతు బంధు ఇస్తున్నారు. ప్రతి క్వింటాల్ కు కిలోల కోత తో రైతు 2000 నష్టపోయారు. ధర్మ కాంట తూకం వేసిన తర్వాత ట్రక్ షీట్ పేరిట దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్ల కొమ్ము కాయడం లేదా మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలన్నారు. ఇథనాల్ కాలుష్యం వస్తె ముక్కు భూమికి రాస్తానంటు కొప్పుల ఈశ్వర్ సవాలు పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పందిస్తూ ఇప్పటికే ఈశ్వర్ కు ముక్కు భూమికి రాసినంత పని అయింది. రాబోయే ఎన్నికల్లో ఈశ్వర్ ను ఎట్లా అయిన ఓటర్లు ముక్కు భూమికి రాపిస్తారు. రైస్ మిల్లు ఏర్పాటు చేస్తేనే కిలోమీటర్ వరకు జనం ఉన్నచోటఫ్యాక్టరీఏర్పాటు చేయవద్దు అని కనీస ఆలోచన లేదు. వరికి ప్రత్యామ్నాయం చెరుకు అని ప్రచారం చేసింది అని గుర్తు చేశారు.

### ఇథనాల్ వద్దు... చక్కెర ముద్దు... కాంగ్రెస్ ప్రచారం చేస్తాం.

"చక్కెర ఫ్యాక్టరీ వద్దు... ఇథనాల్ ముద్దు..." అని మంత్రి ఈశ్వర్ ప్రచారం చేసుకోవాలని సవాలు విసిరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, వీరబత్తిని శ్రీనివాస్, ఎండి. మున్నా, తిమ్మాపూర్ సర్పంచ్ రమ్య లక్ష్మణ్, చందా రాధా కిషన్, గర్వందుల నరేష్, మారు గంగా రెడ్డి, ఇబ్రహీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, కట్ట శివ కుమార్, వేణు రావు, పాల్గొన్నారు.

## జడ్పీ సమావేశంలో గల్ఫ్ అమరులకు సంతాప తీర్మానం ఆమోదించాలి



### గల్ఫ్ అమరులను స్మరించి గౌరవించండి

జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమర వీరుల సంస్మరణను పురస్కరించుకుని ఈనెల 22న జరుగనున్న జగిత్యాల జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో గల్ఫ్ దేశాలలో అమరులైన తెలంగాణ కార్మికులకు సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని గల్ఫ్ జెఏసి బృందం మంగళవారం (20.06.2023) మన్నెగూడెం గ్రామంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతను కలిసి వినతిపత్రం సమర్పించారు. గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల ఆ వినతిపత్రంపై సంతకాలు చేశారు. "నీళ్లు-నిధులు-నియామకాలు,బొగ్గుబాయి-బొంబాయి-దుబాయి" అనే నినాదాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 జూన్ 2 నుండి ఇప్పటి వరకు గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణకు చెందిన 1,800 కి పైగా కార్మికులు గల్ఫ్ దేశాలలో మృతి చెందారు. 2014 కంటే ముందు కూడా వేలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో అమరులయ్యారు. ఎడారి దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులు తాము సంపాదించిన సొమ్మును విదేశీ మారకద్రవ్యం రూపంలో స్వదేశానికి పంపిస్తున్నారు. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల బలోపేతంలో భాగస్వాముల వుతున్నారు. దేశ సరిహద్దుల్లో పనిచేసే సైనికుల తరహాలోనే వీరు కూడా కుటుంబాలను వదిలి దూర తీరాలకు వెళ్లి మాతృభూమి రుణం తీర్చుకుంటున్నందున వారిని స్మరించి సంతాప తీర్మానం చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలి. ప్రవాసి భారతీయ బీమా యోజన అనే రూ. 10 లక్షల విలువైన ప్రమాద బీమా పథకంలో సహజ మరణం ను కూడా చేర్చాలని కోరారు.

## మూడు సంవత్సరాల పైబడిన పిల్లలకు అక్షరాభ్యాసం



తరిగొప్పుల జూన్ 20 (ప్రజామంటలు): మండల కేంద్రము లోని అంగన్వాడి సెంటర్లో మూడు సంవత్సరాల పైబడిన పిల్లలకు అక్షరాభ్యాసం చేపిచ్చిన జనగాం నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలను వినియోగించు కోవాలన్నారు మూడు సంవత్సర ములు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి అన్నారు. ఐదేళ్లు నిండిన పిల్లలను సంబంధిత ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలన్నారు. ఆట పాటలతో కూడిన విద్యతో పాటు ఆరోగ్యానికి పౌష్టికాహారం అందించే అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి గ్రామ సర్పంచ్ దామర ప్రభుదాస్ ఏఎన్ఎం వసంత, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి

### ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన 'సర్కారు విద్య'

### విద్య కు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవం పోసింది



చిల్పూర్ జూన్ 20 (ప్రజామంటలు): జనగామ జిల్లా చిల్పూర్ మండలంలో మన ఊరు-మన బడి కార్యక్రమంతో పాఠశాలలు రూపురేఖలు మారాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం తో పేద విద్యార్థులకు విదేశీ విద్య కల సాకారం అవుతున్నది. దేశంలో అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి 1 లక్షా 25 వేల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం. విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫాం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మల్కాపూర్ మరియు రాజవారం గ్రామంలో విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న- జెడ్పీ చైర్మన్ అండ్ జిల్లా పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవం సందర్భంగా ఈ రోజు చిల్పూర్ మండలంలోని మాల్కపూర్ మరియు రాజవారం గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యూనిఫాం మరియు పుస్తకాలు పంపిణీ చేసి పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ లను ప్రారంభించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. మల్కాపూర్ గ్రామంలో మహిళా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జెడ్పీ నిధుల ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయలు ప్రోసిడింగ్ పత్రాన్ని గ్రామస్తులకు అందజేశారు. రాజవారం గ్రామ వాస్తవ్యులు బైరగోని జంపయ్య భార్య లక్ష్మి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు కోఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఆషాడ మాసము పురస్కరించుకొని మహేంది వేడుకలు



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): పట్టణంలోని శుభమస్తు కళ్యాణ మండపంలో శ్రీ వాసవి మాత మహిళా కిట్టి పార్టీ ఆధ్వర్యంలో ఆషాడ మాసము పురస్కరించుకొని మెహేంది కార్యక్రమాన్ని వైభవంగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహేంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తి ప్రపత్తులతో గోరింటాకును తయారు చేసి మహిళల కిట్టి పార్టీ సభ్యులు ఒకరి చేతులకు ఒకరు పెట్టుకొని ఘనంగా మహేంది ని కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవిమాత మహిళా కిట్టి పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల పనులు ప్రారంభించిన

# జెడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



మేడిపల్లి జూన్ 20 (ప్రజామంటలు): విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన అందించాలని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. మంగళవారం రోజున మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలోని మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద 13.34 కోట్లతో చేపట్టిన పనులు, మౌలిక సదుపాయాలను జెడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. తొలుత పాఠశాలల్లోనీ విద్యార్థులతో కలిసి విద్యా ప్రమాణాలు, అందిస్తున్న భోజనం తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈనాందర్బంగ ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ%ా%. కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు, స్థానికంగా గ్రామాలలో ప్రాసెస్సింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ యూనిట్స్ స్థాపనలో గ్రామీణ యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు అందుతాయని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రైతు బంధు, దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ%ా%. విద్యాభివృద్ధి అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కోట్లాది నిధులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నత పదవులలో నిలవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా షేక్ మాట్లాడుతూ%ా%. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద చేపట్టి పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరుగుచున్నదనీ తెలిపారు. జిల్లాలో మన ఉరు మన బడి మొదటి దశలో 274 పాఠశాలల్లో సుమారు 116 కోట్లతో మౌలిక వుసదుపాయాలు, ప్రహారీ గోడ, వంట గదులు నిర్మాణాల పనులు చేపట్టడం జరిగిందని, రెండవ దశలో మరో 274 పాఠశాలల్లో పనులు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం పథకం క్రింద పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. అల్పాహారం లో భాగంగా విద్యార్థులకు రాగి జావ అందించాలని, తద్వారా విద్యార్థులు చురుకుదనం, ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరన్ రావు మాట్లాడుతూ, స్వంత నిదులతో పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మన ఊరు మన బడి నిధులతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తుకు విద్య నాంది అని, విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూని ఫామ్స్ విద్యార్థులకు అందజేశారు. పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం క్రింద రాగి జావ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్మక్క, ఎంపిపి ఉమా దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, డిపిఒ దేవరాజు, జడ్పీ సీఈఓ రామానుజ చార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది వేడుకల్లో విద్యాదినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ ప్రారంభం

వేలేరు జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాలలో బాగంగా మంగళవారం విద్యాదినోత్సవంను మం డలం లోని వివిద గ్రామాలలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జండాను ఎగురవేసి ఘణంగా జరిపారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, ఉపాద్యాయులు ఇంగ్లిష్ మీడి యంలో విద్యాబోధనాభ్యసన ప్రక్రియ జరగుతున్న విధానం, ప్రభుత్వం పాటశాలల్లో కల్పిస్తున్న సదుపాయలు ఉట్టిపడేలా అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నోటు పుస్త కాల శాశ్వత దాత మాడిశెట్టి సంపత్ కుమార్, హెచ్ ఎం నాగకు మారి తో కలిసి విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంబించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల ప్రగతి నివేది కలను చదివి వినిపించారు. జెడ్పిహెచెస్ వేలేరు పాటశాలలో హెచ్ ఎం నాగకుమారి మాట్లాడుతూ.... ప్రభుత్వం పాటశాలల్లో మనఊరు - మనబడి కార్యక్రమం ద్వారా కలిపిస్తున్న మౌళిక వసతుల అభివృద్ధి, ఇంగ్లిష్ మీడియంలో విద్య, డిజిటల్ తరగతి గదుల ఏర్పాటు, త్రాగునీరు వసతి, డ్యూయల్ డెస్క్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తుల పంపిణీ, వారానికీ మూడు కోడిగుడ్లతో పౌష్టికర మైన మధ్యాహ్నభోజన పంపిణీ తదితర అంశాలను వివరించారు. దాతల సహాయంతో చాలా సదుపాయలను కల్పించుకున్నామని వివరిస్తూ వారి సేవలను కొనియాడారు. ఇదేవిదంగా దాతలు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఆకాంక్షించారు. అటెండర్ అంకుశావలి కృషితో ఏర్పాటు చేసిన విరాళాల పెట్టెను తెరవడంతో దాదాపు 10 వేల రూపాయలు వచ్చాయని అట్టి రూపాయలను తల్లి లేక తండ్రి లేని పిల్లల అవసరాలకు ఉపయోగించే విదంగా ఆలోచిస్తున్నామని తెలిపారు. సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, దాత మాడిశెట్టి సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమంకోసం ప్రభుత్వం కలిపిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని అభివృద్ధి సాధించాలని, ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. ప్రయివేట్ మోజులోపడి ఆర్థిక భారాన్ని మోయకూడదన్నారు. విద్యార్థుల



సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్శించాయి. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేసారు. అనంతరం ఉపాద్యాయులు అతిథులను, దాతలను సన్మానిం చారు. కార్యక్రమంలో సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, ఎస్ఎంసి సబ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని ఢిల్లీ పై యుద్ధం డా. జేరిపోతుల పరశురామ్



జనగామ జూన్ 20 (ప్రజామంటలు): కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని జులైలో జరుగు పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని జులై 26న ఛలో ఢిల్లీ ని జయప్రదం చెయ్యాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు. జనగామ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాల వేసి మాట్లాడారు. జూలై 26న కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఢిల్లీ వెళ్దాం రండి, కేంద్రంపై యుద్ధం చేద్దాం రండి అనే పిలుపుతో కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. అంబేద్కర్ వాదులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు గిరిమల్లె రాజు, పిడుగు ఆశీర్వాదం, ఉడుగుల సాగర్, బోట్ల వెంకటేష్, తాండ్ర కిరణ్, పి. రాజశేఖర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం సమావేశం



నర్మెట్ట జూన్ 20 (ప్రజామంటలు): తెలంగాణ కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా నర్మెట్ట మండలంలో మచ్చుపాడు గ్రామంలో కుమ్మర సంఘం సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ జనగామ జిల్లా అధ్యక్షుడు ఏనుగుతల యాదగిరి హాజరై మాట్లాడుతూ.... కేసిఆర్ నాయకత్వంలో కుల వృత్తి దారులు చాలా సంతోషం వ్యక్త పరుస్తున్నారు. ఎందుకు అంటే గత ప్రభుత్వాలు ఏనాడూ కుల వృత్తిదారులని పట్టించుకున్న పాపాన పోలేదు తెలంగాణ రాష్ట్ర అపర భగీరథుడు బంగారు తెలంగాణ సాధకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బాగా ఆలోచించి అన్ని కులాల వారికి ఏం ఇస్తే వాళ్లకు ఉపాధి దొరుకుతుందో వాటిని సమకూర్చుకోవడానికి లక్ష రూపాయలు సహాయం ప్రకటించడం ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుమ్మరి కులస్తులు చాలా వెనుక బడి ఉన్నారు కుమ్మరి సంఘము తరుపున అన్ని మండలాల్లో తిరుగుతూ అందరిని కలుపుకొని జనగామ లో అతి త్వరలో కుమ్మర్లు బీసీ ఆత్మ గౌరవ సభ నిర్వించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంగపెల్లి కుమార్, నియోజకవర్గ కన్వీనర్ నాంపెల్లి అశోక్, మండల నాయకులు నాగరాజు, రాయరపు సత్యం, వంగపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం

### అన్నప్రాసన నిర్వహించిన 15వ వార్డ్ కౌన్సిలర్



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు): పట్టణంలోని 15వ వార్డు లో గల శంకులపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కౌన్సి లర్ తోట మల్లికార్జున్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిం చడం జరిగింది. అలాగే చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు స్వరూప రాణి, రాణి, అంగన్వాడి టీచర్ నీరజ, ఆయా శంకరమ్మ, లబ్ధిదారులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.


## గడ్డి వాము దగ్ధం..మంటలను ఆర్పిన ఫైర్ ఇంజన్



ఎల్కతుర్తి జూన్ 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామంలో మంటలు చెలరేగి వ్యవసాయ రైతు ఎర్రోళ్ల పోచయ్య తండ్రి పేరు దుర్గయ్య కు సంబంధించిన మూడు ట్రాక్టర్ల గడ్డి వాముకు మంటలు అంటుకొని కాలుతున్న సమయంలో వరి గడ్డికి అనుకొని ఉన్న 15 టేక్ చెట్లు 30 పైపులు పూర్తిగా కాలి బూడిదైనాయి. ఎర్రోళ్ల పోచయ్య రైతు ఆస్తి విలువ దాదాపు రెండు లక్షలు ఉంటుందని తెలిపాడు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా మంటలను చల్లార్పినారని కన్నీరు మున్నీరైనాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకున్నాడు.

## మాణికేశ్వర్ నగర్ బస్తీవాసుల దీక్ష

### మద్దతిచ్చిన నోముల ప్రకాష్ రావు



సికింద్రాబాద్ జూన్ 20 (ప్రజామంటలు): సికింద్రాబాద్ తార్నాక డివిజన్ మాణికేశ్వర్ నగర్ లో ఆసుపత్రి కోసం బస్తీ వాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిభిరాన్ని మంగళవారం సందర్శించిన కాంగ్రెస్ నాయకుడు నోముల ప్రకాష్ రావు తన మద్దతు పలికారు. 78 రోజులుగా బస్తీ వాసులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా.. అటు ప్రభుత్వం, ఇటు ఎమ్మెల్యే వారిని పట్టించుకోవడం దారుణం అన్నా రు. ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు పెట్రోల్ బంకులకు, వ్యా పార కార్యకలాపాలకు స్థలాలు ఏ విధంగా కేటాయిస్తుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ మాదిరిగా ఆసుపత్రిని కూడా కొట్లాడి తెచ్చుకోవాల్సిందేనా అని ఆయన ప్రశ్నించారు. నిరాహార దీక్ష చేస్తున్న బస్తీవాసులకు నిమ్మరసం ఇచ్చి ఈరోజు దీక్షను విరమింప చేశారు. 78 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష 100 రోజుల లోపు ప్రభుత్వం పట్టించుకోకపోతే తాను కోర్టులో రిట్ వేస్తానని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హాస్పిటల్ కి మొదటి శంకుస్థాపన రాయి తానే వేస్తా అని అన్నారు. కార్యక్ర మంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ జగదీష్ బి, బ్లాక్ ప్రెసిడెంట్ సురేష్ లాల్, ఎంఆర్ శ్రీనివాస్, మాయ బ్రహ్మ, చేపూరి వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై హైదరాబాద్ లో భారీ బహిరంగసభ



సికింద్రాబాద్ జూన్ 20 (ప్రజామంటలు): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై జులై 3 వ వారంలో హైదరాబాద్ లో జరిగే మాదిగ, ఉపకులాల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ కో ఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ కోరారు. మంగళవారం బౌద్ధనగర్ డివిజన్ పార్శీగుట్ట న్యూ అశోక్ సేవా సం ఘంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ..ఇన్నాళ్ళు వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని నమ్మించి, మాదిగల ఓట్లను దండుకొని, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేసిన రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వీఎస్.రాజు, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్, గణేశ్, కొమ్ము శేఖర్, మహేశ్, శివప్రసాద్, సురేందర్, మోహన్ రావు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ డిమాండ్



కరీంగర్ జూన్ 20 (ప్రజామంటలు): మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ పత్రిక విలేకరుల సమావేశం ద్వారా తాను పార్లమెంటు సభ్యునిగా ఉన్న కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై, తన తర్వాత పార్లమెంటు సభ్యులుగా ఉన్న బోయిన్ పల్లి వినోద్ కుమార్, ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి పై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో వినోద్ కుమార్ గారిని, బండి సంజయ్ ని బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు., బహిరంగ చర్చకు న్యాయ నిర్ణేతలుగా జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు, జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులను, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులను ఆహ్వానించారు. పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నేడు జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులను స్వయంగా కలిసి బహిరంగ చర్చకు ఆహ్వానించారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా 37వ ఎడిషన్ తెలంగాణ ఒలంపిక్ రన్. పాల్గొన్న శాసనసభ సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కౌన్సిలేట్స్ ,ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిఈటి ఉపాధ్యాయుల బృందం, పోలీసు సిబ్బంది, జనగామ పట్టణ బిఅర్ ఎస్ మహిళ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి సోమిరెడ్డి

## దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని బడిబాట



ఎల్కతుర్తి జూన్ 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చింతలపల్లి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ రజిత విద్యా దినోత్సవం రోజున ఎంపీపీఎస్ చింతలపల్లి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఏకారూప దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి కుడితాడి అనిత ఎంపీటీసీ బొంకూరి రజిత విద్యార్థుల ర్యాలీ ప్రారంభించారు. హెచ్ఎం రమణ బిక్షపతి జాతీయ జెండా ఎగురవేసిన తదనంతరం సర్పంచ్ కుడితాడి అనిత ఎంపీటీసీ రజిత చే ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలన్నారు ఈ సమావేశానికి ఎస్ఎంసి చైర్మన్ భలే రావు సోమాజి గ్రామ కార్యదర్శి సతీష్ కారోబార రవి అంగన్వాడీ టీచర్ మాలతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రమణ, బిక్షపతి ఉపాధ్యాయురాలు దామెర పద్మ, సర్పంచ్ కుడితాడి అనిత ఎంపీటీసీ బొంకూరి రజిత పి.ఎస్.ఎస్. భీమయ్య జయ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి గ్రామంలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



వేలేరు జూన్ 20 (ప్రజామంటలు): వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏ. మాధవి అధ్యక్షతన విద్యా దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జరిపిన సమావేశంలో 2022 -23 విద్యా సంవ త్సరంలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులు మాలోతు తిరుపతి, ఎల పూజ లకు ఎర్రబెల్లి గ్రామానికి చెందిన తెలుగు పండిట్ అల్లం నర్సయ్య తమ తండ్రిగారైన కీర్తిశేషులు అల్లం యాదగిరి స్మారకార్థం 3 వేల రూపాయలు, 2 వేల రూపాయలను అందిం చారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రోత్సాహకాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ గూడ కవితా రాజకుమార్, ఉప సర్పంచ్ అల్లం సతీష్, వార్డ్ మెంబర్లు విద్యా కమిటీ ఛైర్మన్ మాచర్ల రమాదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో విద్యా దినోత్సవం



- ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అబ్దుల్,
- నాగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి

తరిగొప్పుల జూన్ 20 (ప్రజామంటలు): దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళాలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అబ్దుల్ నాగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి ఎంపికయ్యారు. జిల్లా గణిత బోధన అంశం పై జిల్లా ద్వితీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా చింతగట్టు వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు విద్యాబుద్ధుల పట్ల పూర్తిగా అవగాహన కల్పించేందుకు మా సాయశక్తుల కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏడెల్లి కృష్ణారెడ్డి, వివిధ మండలాల ఎంఈఓ లు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట జాతరలో మర్రి శశిధర్ రెడ్డి

### ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం



సికింద్రాబాద్ జూన్ 20 (ప్రజామంటలు): బల్కంపేట శ్రీరేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవ వేడుకలు మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన స్వయంగా భక్తులకు భోజనాన్ని వడ్డించారు. ఎండవేడి తీవ్రత అధికంగా ఉండటంతో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసి, వాటర్ ప్యాకెట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకలమండి స్కూల్ లో విద్యా దినోత్సవం



సికింద్రాబాద్ జూన్ 20 (ప్రజామంటలు): సర్కార్ స్కూళ్ళ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బన్సీలాల్ పేట కార్పొరేటర్ కే.హేమలత అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురుకుల పాఠశాలల్లో ఇటీవల సీట్లు సాధించిన విద్యార్థులతో పాటు వారి ప్యారెంట్స్ ను ఘనంగా సత్కరించారు. ఎంబీబీఎస్ సీటు సాధించిన హెచ్యూజే-టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ సెక్రటరీ చంద్రశేఖర్ కుమార్తె ఈ.పావని ని కార్పొరేటర్ ఈసందర్భంగా సన్మానించి, అభినందిం చారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సాధన కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ వీజే శేషగిరిరావు, బి.నర్సింగ్ రావు, నాయకులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవం

మహాదేవపూర్ జూన్ 20 (ప్రజామంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య దినోత్సవం వైభవంగా జరిగింది తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు 19వ రోజు విద్యార్థులతో విద్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు మన ఊరు మనబడి నినాదాలతో విద్యార్థుల ప్లా కార్డు ప్రదర్శనలు ర్యాలీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా పాఠశాలల ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లను పాఠశాల యజమాన్య కమిటీలతో కలిసి ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు విద్యార్థులతో ఐ కోడింగ్ ప్రదర్శనలు ఇప్పించి ప్రభుత్వ పెద్దలతో ప్రశంసలు పొందిన పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకు వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మడక మధు శాలువాతో ఘనంగా సన్మానించి దశాబ్ది ఉత్సవాలు విద్యా దినోత్సవం జ్ఞాపిక ను అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత ఎంపీపీ బి రాణి బాయ్, జడ్పిటిసి గుడాల అరుణ, ప్రధానోపాధ్యాయులు బొల్లం సతీష్,



అశోక్, తిరుపతి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్లు నల్ల భూమా ధర్మయ్య, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాదగ్గర మజ్జిగ ఉంది


విమర్శకులకు కౌంటర్ ఇచ్చిన తమన్ సౌత్ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఎస్ఎస్ తమన్ పేరు తప్పకుండా వినిపిస్తుంది. తన క్లాస్ అండ్ మాస్ మ్యూజిక్ తో కట్టి పడేస్తున్నారు. ఒకటి రెండు కాదు ఏడాది పొడుగునా ఏదో ఒక సినిమాకు తన సంగీతంతో అలరిస్తుంటాడు. ఇక విషయాని కొస్తే స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ తమన్ కి మధ్య మంచి అనుబంధం ఉందన్న సంగతి తెలిసిందే. వీళ్ల కాంబో కు స్పెషల్ క్రేజ్ ఉంది. అలా వైకుంఠపురంలో సినిమా పాటలతో అంతర్జాతీయ స్థాయిలో అలరించారు. వీరి పాటలకు ఇంటర్నేషనల్ ఆడియన్స్ సైతం ఉర్రూతలూగారు.అయితే తమన్ పై చాలా సార్లు కంప్లైట్స్ వస్తున్నాయి. ఆయన ఒప్పుకున్న ప్రాజెక్టులు సమయానికి ఇవ్వడు అని పెద్ద హీరోలు సైతం స్టేజి మీద చెప్పిన దాఖలాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే... ఆయన పై కాపీ ముద్ర మాత్రం చెదరడం లేదు. చాలాసార్లు తను ఇచ్చిన ట్యూన్స్ని కాపీ కొట్టడం... లేదా తమిళ సినిమాల్లోని పాటలను కాపీ చేస్తాడనే ఆరోపణలు తమన్ పై ఉన్నాయి. ఈ క్రమంలో త్రివిక్రమ్ మహేశ్ బాబు కాంబోలో వస్తున్న గుంటూరు కారం విషయం లో కూడా తమన్ పై కాపీ ఆరోపణలు వచ్చాయి. గుంటూరు కారం మూవీ టైటిల్ తో పాటు ఫస్ట్ గ్లింప్స్ వీడియోకి తమన్ ఇచ్చిన బీజీఎం కాపీ అని నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. అంతే కాకుండా ఈ సినిమా నుంచి తమన్ ను తప్పించి.. కోలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ లేదా జీవీ ప్రకాశ్ కు అవకాశం ఇచ్చారని వార్తలు వస్తున్నాయి. దీని పై ఎవరూ అధికారిక ప్రకటన అయితే చేయలేదు. గుంటూరు కారం చిత్రం నుంచి మ్యూజిక్ డైరెక్టర్ తనను తప్పించినట్లు సోషల్ మీడియా లో జరుగుతున్న ప్రచారం పై తమన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతా నుంచి ఓ పోస్ట్ పెట్టారు. అందులో 'నా స్టూడియో దగ్గర మజ్జిగ స్టాల్ ను ప్రారంభిస్తున్నాను. కడుపు మంట లక్షణాలు ఉన్నవారందరికీ ఫ్రీగా అందిస్తాను. అప్పుడైనా కోలుకుంటారు. దయచేసి నా టైంను వృథా చేయొద్దు. నాకు చాలా పని ఉంది' అంటూ రాసుకొచ్చాడు.



అయితే ఈ సినిమా లో తాను కంటిన్యూ అవుతున్నాడో లేడో మాత్రం క్లారిటీ ఇంకా రాలేదు.

# ఆదిపురుష్ కలెక్షన్లు డల్.. వీకెండ్‌లో మాత్రం ఫుల్

ఓ వైపు ఆందోళనలు..మరో వైపు విమర్శలు వస్తున్న క్రమంలో ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమా గత శుక్రవారం భారీ స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన కలెక్షన్లు రాబట్టింది. ఓం రౌత్ దర్శకత్వంలో తెరపైకి వచ్చిన ఈ సినిమా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని విడుదలకు ముందు ఫ్యాన్స్ చాలా నమ్మకం పెట్టుకున్నారు. అనుకున్నట్లుగానే వీకెండ్ లో ఈ సినిమా కలెక్షన్స్ భారీగానే వచ్చాయి. వీకెండ్స్ తర్వాత మాత్రం ఒక్కసారిగా డౌన్ అయిపోయింది. అసలు ఈ స్థాయిలో కలెక్షన్స్ డౌన్ అవుతాయి అని ఎవరు ఊహించి ఉండరు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఆదిపురుష్ సినిమా వీకెండ్ అనంతరం చాలా తక్కువ స్థాయిలో కలెక్షన్స్ అందుకుంది. మొదటి రోజు ఈ సినిమాకు ఏపీ తెలంగాణలో వచ్చిన షేర్ 32.84 కోట్లు రెండవ రోజు 15.04 కోట్లు మూడవరోజు 17 కోట్లు వచ్చాయి.ఇక నాలుగవ రోజు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఈ సినిమా కేవలం 4.8 కోట్ల షేర్ మాత్రమే అందుకుంది. అంటే మొత్తం నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఆదిపురుష్ సినిమాకు 69.76 కోట్ల షేర్ కలెక్షన్స్ 110.40 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ దక్కింది. ఇక మిగతా రాష్ట్రాల్లో చూసుకుంటే ఈ సినిమా కర్ణాటకలో ఇప్పటివరకు 10.81 కోట్లు మేర అందుకోగా తమిళనాడులో 2.6 కోట్ల రేంజ్ లో కలెక్షన్స్ అందుకుంది.ఇక కేరళలో పెద్దగా ఓపెనింగ్స్ ఏమీ రాలేదు. కేవలం అక్కడ ఇప్పటివరకు 72 లక్షలు షేర్ మాత్రమే వచ్చింది. ఇక హిందీ అలాగే రెస్ట్ ఆఫ్ ఇండియా మొత్తం చూసుకుంటే 59.20 కోట్ల షేర్ దక్కింది. ఇక ఓవర్సీస్ లో ఈ సినిమాకు 4 రోజుల్లో 20.90 కోట్ల కలెక్షన్స్ వచ్చాయి. మొత్తంగా సోమవారం నాటికి ప్రపంచవ్యాప్తంగా నాలుగు రోజుల్లో ఆదిపురుష్ సినిమా రూ.163.45 కోట్ల షేర్ కలెక్షన్స్ రూ.326.15 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ అందుకుంది.. ఇక ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా చేసిన ప్రీ రిలీజ్ బిజినెస్ 240 కోట్లు. దీంతో 242 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ పిక్స్ అయింది. ఇక ఈ సినిమా ప్రాఫిట్ లోకి రావాలి అంటే ఇంకా బిజినెస్ కు తగ్గట్టుగా లెక్షన్స్ రావాలి.




## ఓటీటీలో దూసుకెళ్తున్న అన్నీ మంచిశకునములే.. చిత్రం

సంతోష్ శోభన్ హీరోగా నందినిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అన్నీ మంచి శకునములే. ఫ్యామిలీ ఎంటర్ ట్రైనర్ గా గత నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ ఫీల్ గుడ్ మూవీకి అందరూ ఇంప్రెస్ అయ్యారు. కాగా ఈ మూవీ థియేటర్స్ లోనే కాదు ఓటీటీలోనూ ఇప్పుడు అదరగొడుతోంది.గత నెల మే 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసింది. సినిమా విడుదలైన సరిగ్గా నెలకు ఓటీటీకి వచ్చేసింది. ఈ సినిమాని మంచి ధరకు ప్రముఖ ఓటీటీ సంస్థ అమేజాన్ ప్రైమ్ కొనుగోలు చేసింది. కాగా జూన్ 17 నుంచి ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ఇప్పుడు ఓటీటీలో కూడా ఈ మూవీకి పాజిటివ్ రెస్పాన్స్ ఎక్కువగా వస్తున్నట్లు తెలుస్తోంది. అమేజాన్ ప్రైమ్ లో ఇప్పటి వరకు చాలా సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. కాగా వాటిలో ఎక్కువ మంది ప్రేక్షకులు చూసిన సినిమాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి అన్నీ మంచి శకునములే కూడా చేరిపోయింది.ఈ మూవీ ప్రైమ్ లో రికార్డు క్రియేట్ చేసింది. ఈ మూవీని ఎక్కువ మంది వీక్షించారట. ప్రైమ్ లో ప్రస్తు?తం ఈ మూవీ ట్రెండ్ అవుతుండటం విశేషం. కుటుంబంతో కలిసి సరదాగా చూసి ఆనందించే సినిమా కావడంతో అందరూ ఈ మూవీ చూడటానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ మూవీ విడుదలైన సమయంలో కొందరిని అమితంగా ఆకట్టుకోగా కొందరు మాత్రం పెదవి విరిచారు. ఎక్కువ మందికి మూవీ తీసిన విధానం బాగా నచ్చింది. ఎమోషన్స్ బాగా క్యారీ అయ్యాయి. న్యారేషన్ స్లో గా ఉండటం కొన్ని కొన్ని సీన్లు మరీ సాగదీసినట్లు గా ఉండటం సినిమాకి మైనస్ అయ్యింది అన్నీ మంచి శకునములే సినిమాలో సంతోష్ శోభన్ సరసన మాళవికా నాయర్ నటించింది.

## మెగాస్టార్ చిరంజీవి ఇంట సంబరాలు



మనవరాలిని చూసి ఉప్పొగిన చిరు మెగాస్టార్ చిరంజీవి ఇంట సంబరాలు మొదలై య్యాయి. రామ్‌చరణ్ తండ్రి అయ్యారు. ఉపాసన మంగళవారం పండంటి పాపకు జన్మనిచ్చింది. హైదరాబాద్ జూబ్లిహిల్స్ అపోలో ఆసుపత్రిలో ఉపాసన పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. మహాలక్ష్మి రాకతో మెగా ఇంట ఆనందాలు వెల్లువెత్తాయి. అలాగే టాలీవుడ్ ప్రముఖులు రామ్ చరణ్ ఉపాసన జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. మనవరాలి రాకతో మెగా స్టార్ చిరంజీవి ఆనందంలో మునిగితే లుతున్నారు. గ్రాండ్ డాటర్ కు వెల్కమ్ చెబుతూ ఇంతకుముందే ట్వీట్ చేసిన చిరు ముద్దుల మనవరాలిని చూడటానికి ఆసుపత్రికి చేరుకున్నారు. మాట్లాడిన చిరంజీవి.. ఈ వార్త తమ కుటుంబానికి ఎంతో సంతోషాన్ని కలిగించిం దన్నారు. అంతేకాదు తమ కుటుంబానికి ఎంతో ఇష్టమైన మంగళవారం రోజే మనవరాలు జన్మించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉపాసన డెలివరీ డేట్ ప్రకటించినప్పటి నుంచీ అందరిలోనూ ఆసక్తి నెలకొంది. డెలివరీకు రోజులు దగ్గర పడు తున్నకొద్దీ మెగా ఫ్యామిలీతో పాటు అందరి లోనూ ఉత్కంఠ మొదలైంది.అందరూ అను కున్నట్టుగానే మంగళవారం తెల్లవారుజా మున 4 గంటలకు ఉపాసన పండంటి పాపకు జన్మనిచ్చింది. ఈ మేరకు అపోలో వైద్యుల బృందం హెల్త్ బులిటెన్ ను ప్రకటించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్టు బులిటెన్ లో పేర్కొంది. దీంతో మెగా ఇంట సంబరాలు మొదలైయ్యాయి. ఇదే విషయాన్ని మెగాస్టార్ చిరంజీవి చెప్పారు. తాము ఆంజనేయ స్వామిని ఆరాధిస్తామని, ఆ స్వామికి ఇష్టమైన రోజైన మంగళవారం నాడు పాప పుట్టడం సంతోషంగా ఉంద న్నారు. మవనరాలి రాకతో మెగాస్టార్ చిరం జీవి తాతయ్య పోస్ట్ కు ప్రమోట్ అయ్యారు. పాప మంచి ఘడియల్లో పుట్టిందని, జాతకం కూడా చాలా బాగుందని అంటున్నారని పొంగి పోయారు. ఆ ప్రభావం ముందు నుం చీ తమ ఫ్యామిలీలో కనబడుతుందని చెప్పారు.

## రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ

### కరణ్ దర్శకత్వంలో ఏడేళ్ల తరవాత మూవీ




హిందీ చిత్రసీమలో ప్రేమకథల కు కేరాఫ్ అడ్రెస్‌గా కరణ్ జోహార్‌ను చెప్పుకుంటుంటారు. తీసింది కొన్ని సినిమాలే అయినా.. అన్ని బంపర్ హిట్లే. ఆయన నుంచి సినిమా వస్తుందే అది పక్కా బ్లాక్‌బస్టర్ హిట్టే అనే విధంగా బాలీవుడ్ ప్రేక్షకులు భావిస్తుంటారు. ఇక గతకొంత కాలంగా కరణ్ అడపాదడపాగా సినిమాలకు దర్శకత్వం వహిస్తూ వస్తున్నాడు. ఏడేళ్ల తర్వాత కరణ్ రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ సినిమా కోసం మెగాఫోన్ పట్టాడు. రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఒక్క డైలాగ్ లేకుండా సంగీతంతోనే టీజర్‌ను నింపేశారు. కరణ్ తన స్టైల్ ఆఫ్ కామెడీని, ఎమోషన్స్‌ను పుష్కలంగా దట్టించినట్లు టీజర్ చూస్తే స్పష్టమవుతుంది. ప్రేమ, భావోద్వేగం, సంఘర్షణ వంటి మూడింటి కలయికలో ఈ సినిమా రూపొందింది. కుటుంబ కథా నేపథ్యంలో మంచి ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. ధర్మేంద్రా, జయా బచ్చన్ కీలకపాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. కరణ్ జోహార్ ఇండస్ట్రీలోకి వచ్చి పాతికేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సినిమాను తెరకెక్కించాడు.

# రసపట్టులో యాషెస్ సీరిస్

## 174 పరుగులు చేస్తే ఆస్ట్రేలియాదే విజయం




లండన్,జూన్20:యాషెస్ సిరీస్ తొలిటెస్టు రసవత్తరంగా సాగుతోంది. ఆఖరి రోజు గెలుపు అవకాశాలు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లకు సమానంగా కనిపిస్తున్నాయి. ఐదు టెస్టుల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఆస్ట్రేలియాకు 174 పరుగులు కావాలి. చేతిలో 7 వికెట్లు ఉన్నాయి. దాంతో, ఆసీస్‌ను విజయం ఊరిస్తోంది. ఇంతకుముందు ఇంగ్లండ్ గడ్డపై ఆస్ట్రేలియా రికార్డు ఛేదన 2001లో ట్రెంట్ బ్రిడ్జ్ లో జరిగిన టెస్టులో ఆఖరి రోజు కంగారు జట్టు 158 పరుగులు కొట్టింది. ఏడు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై సంచలన విజయం సాధించింది. ఇప్పటివరకు ఆసీస్‌కు అదే రికార్డు ఛేదన కావడం విశేషం. కానీ, ప్రస్తుతం ఆసీస్ బ్యాటింగ్ విభాగం బలంగా ఉంది. ఆ జట్టులోని మిడిలార్డర్ ఆటగాళ్లు ట్రావిస్ హెడ్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ సూపర్ టచ్‌లో ఉన్నారు. దాంతో, 174 టార్గెట్‌ను ప్యాట్ కమిన్స్ సేన ఈజీగా చేరుకునే అవకాశం లేకపోలేదు. నాలుగో రోజు ఇంగ్లండ్ 273 ఆలౌటయ్యింది. నాథన్ లియాన్, ప్యాట్ కమిన్స్ నాలుగేసి వికెట్లతో ఆతిథ్య జట్టును వణికించారు. ఆ తర్వాత డేవిడ్ వార్నర్(36), ఉస్మాన్ ఖవాజా(34 నాటౌట్) ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించారు. అయితే.. వార్నర్‌ను ఔట్ చేసి రాబిన్సన్ ఇంగ్లండ్‌కు బ్రేక్ ఇచ్చాడు. సీనియర్ పేసర్ స్టువార్ట్ బ్రాడ్ చెలరేగాడు. మార్నస్ లబూషేన్(13), స్టీవ్ స్మిత్(6)ను ఔట్ చేసి ఆసీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఖవాజా, నైట్‌వాచ్‌మన్ స్కాట్ బోలాండ్(13) మరో వికెట్ పడకుండా ఆడారు. ఇంకా.. ట్రావిస్ హెడ్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది. దాంతో, ఆసీస్ విజయంపై ధీమాగా ఉంది. అయితే.. ఐదోరోజు తొలి సెషన్ కీలకం కానుంది. అండర్సన్, బ్రాడ్, మోయిన్ అలీ.. విజృంభిస్తే మ్యాచ్ ఇంగ్లండ్ వైపు తిరుగుతుంది. అలాకాకుండా ఆసీస్ బ్యాటర్లు రెండు, మూడు భాగస్వామ్యాలు నిర్మిస్తే అలవోకగా గెలుస్తుంది.

## ఫుట్‌బాల్ స్టార్ కైలియన్ ఎంబాపే సరికొత్త రికార్డు

### ఫ్రాన్స్ తరపున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నమోదు



న్యూఢిల్లీ,జూన్20 : ఫుట్‌బాల్ స్టార్ కైలియన్ ఎంబాపే సరికొత్త రికార్డు సాధించాడు. ఒకే సీజన్‌లో ఫ్రాన్స్ తరపున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతేకాదు, ఈసారి పీఎస్‌జీ క్లబ్ తరపున కూడా టాప్ గోల్ స్కోరర్ అతనే. దాంతో, 65 ఏళ్ల రికార్డు బద్ధలు కొట్టాడు. ఈ సీజన్‌లో ఎంబాపే ఏకంగా 54 గోల్స్ కొట్టాడు. యూరో 2024 క్వాలిఫయర్స్ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. గ్రీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ యంగ్‌స్టర్ 55వ నిమిషంలో పెనాల్టీని గోల్ పోస్ట్‌లోకి పంపి 54వ గోల్ ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ రికార్డు దివంగత స్ట్రైకర్ జస్ట్ ఫొంటేన్ పేరు మీద ఉంది. అతను 1957-58లో ఒకే సీజన్‌లో 53 గోల్స్ చేసి రికార్డు నెలకొల్పాడు. ఖతర్‌లో నిరుడు జరిగిన వరల్డ్ కప్ ఫైనల్లో ఎంబాపే సంచలన ప్రదర్శన చేశాడు. హ్యాట్రిక్ గోల్స్ కొట్టి ఫ్రాన్స్‌ను గెలిపించినంత పనిచేశాడు. అయితే.. షూటౌట్‌లో 4-2తో గెలిచిన అర్జెంటీనా వరల్డ్ కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. టోర్నీలో అత్యధికంగా 8 గోల్స్ కొట్టిన ఎంబాపేకు గో÷-డలెన్ బూట్ అవార్డు దక్కింది.

## కసరత్తులు వదిలేదు లేదు

### జూన్ 20ననే ఫస్ట్ టెస్ట్ మ్యాచ్ ఆడిన కోహ్లీ



లండన్,జూన్20 : మ్యాచ్‌లు ఉన్నాలేకున్నా కోహ్లీ మాత్రం నిత్యం జిమ్‌లో శ్రమిస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రస్తుతం భారత జట్టుకు ఎలాంటి మ్యాచ్‌లు లేకపోయినప్పటికీ జిమ్‌లో తన కసరత్తులను మాత్రం ఆపడం లేదు. ప్రస్తుతం టీమిండియాకు నెల రోజుల పాటు ఎలాంటి మ్యాచ్‌లు లేవు. దీంతో సెలవులను వినియోగించు కుంటున్న ఆటగాళ్లంతా కుటుంబంతో యాత్రలకు వెళ్లి ఎంజాయ్ చేస్తున్నారు. కోహ్లీ కూడా ఒక వైపు కుటుంబంతో ఎంజాయ్ చేస్తూనే జిమ్‌లో కసరత్తులు కూడా చేస్తున్నాడు. తాను జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశాడు విరాట్. దానికి ' సాకులు వెతకండి లేదా మెరుగయ్యేలా చూడండి ' అనే క్యాప్షన్ పెట్టాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన ఫ్యాన్స్ తమ అభిమాన క్రికెటర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఫిట్‌నెస్ విషయంలో కోహ్లీ తోపు అనేది ఇందుకేనంటూ కొనియాడుతున్నారు. కాగా విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్లోకి అరంగేంట్రం చేసింది కూడా ఇదే రోజు కావడం గమనార్హం. 2011 జూన్ 20న కోహ్లీ తన ఫస్ట్ టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

## వీనస్ విలియమ్స్ సంచలన విజయం

### 48వ ర్యాంకర్ కమిలా గ్లోర్జిపై గెలుపు

లండన్,జూన్20 : ఒకప్పటి వరల్డ్ నంబర్ 1 వీనస్ విలియమ్స్ సంచలన విజయం సాధించింది. ఈమధ్యే గాయం నుంచి కోలుకున్న ఆమె 48వ ర్యాంకర్ కమిలా గ్లోర్జిపై గెలుపొందింది. బర్మింగ్‌హమ్ క్లాసిక్‌లో ఆమె 7-6 (5), 4-6, 7-6 (6)తో కమిలాను చిత్తు చేసింది. 3 గంటల 17 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఈ అమెరికా నల్ల కలువ పట్టువిడవకుండా పోరాడింది. ఈ విజయానికో ఓ ప్రత్యేకత ఉంది. టాప్ 50లో ఉన్న క్రీడాకారిణిపై వీనస్ గెలుపొందడం నాలుగేళ్లలో ఇదే తొలిసారి. గత కొన్ని రోజులుగా చాలా మ్యాచ్‌లు మిస్ అయ్యాను. అందుకని ఈ విజయం నాకు చాలా గొప్పగా అనిపిస్తోంది' అని మ్యాచ్ అనంతరం వీనస్ సంతోషం వ్యక్తం చేసింది. ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు, ఐదు వింబుల్డన్ ట్రోఫీలు నెగ్గిన వీనస్ ప్రస్తుతం 697 ర్యాంక్‌లో ఉంది. ఒకప్పుడు మహిళల టెన్నిస్ అంటే.. వీనస్ విలియమ్స్, సెరెనా విలియమ్స్ మాత్రమే గుర్తుకొచ్చేవాళ్లు. ఈ అక్కాచెల్లెళ్లు అంతంగా తమ ఆధిపత్యం చెలాయించారు. టోర్నీ ఏదైనా టైటిల్ విజేతగా నిలిచేది మాత్రం ఈ ఇద్దరిలో ఎవరో ఒకరే. చెల్లెలు సెరెనాతో కలిసి వీనస్ డబుల్స్‌లో టైటిళ్లు కొల్లగొట్టింది. అయితే.. కొత్త తరం క్రీడాకారిణులు వచ్చాక పోటీ ఎక్కువైంది.

## నెదర్లాండ్స్ క్రికెట్ జట్టు భారీ స్కోరు

### జింబాబ్వేపై 6 వికెట్ల నష్టానికి 315 పరుగులు



న్యూఢిల్లీ,జూన్20 : నెదర్లాండ్స్ క్రికెట్ జట్టు వన్డేల్లో రెండోసారి అత్యధిక స్కోర్ నమోదు చేసింది. వన్డే వరల్డ్ కప్ 2023 క్వాలిఫైయర్ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించింది. హరారే స్పోర్ట్స్ క్లబ్ స్టేడియంలో మంగళవారం జింబాబ్వేపై 6 వికెట్ల నష్టానికి 315 పరుగులు చేసింది. ఓపెనర్ విక్రమ్‌జిత్ సింగ్(88), కెప్టెన్ ఎడ్వర్డ్స్(83),మాక్స్ ఒడోవ్డ్(59) అర్ధ సెంచరీలతో చెలరేగారు. దాంతో నెదర్లాండ్స్ వన్డేల్లో రెండోసారి రికార్డు స్కోర్ కొట్టింది.నెదర్లాండ్స్ జట్టు మొదటిసారి 2007లో బెర్ముడాపై 8 వికెట్ల నష్టానికి 315 స్కోర్ చేసింది. ఆమ్యాచ్‌లో 172 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ గెలుపొందింది. మొత్తంగా.. ఇప్పటివరకు నెదర్లాండ్స్ వన్డేల్లో ఐదోసారి 300లకు పైగా పరుగులు సాధించింది. ఏడాది వన్డే వరల్డ్ కప్ భారత్‌లో జరగనుంది. ఈ మెగా టోర్నీకి ఇప్పటికే 8 జట్లు అర్హత సాధించాయి. మిగిలిన రెండు స్థానాల కోసం మొత్తం పది జట్లు పోటీపడుతున్నాయి. వీటిలో మాజీ చాంపియన్లు వెస్టిండీస్, శ్రీలంక కూడా ఉన్నాయి. వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ మ్యాచుల్లో ఈ రెండు జట్లు పసికూనలతో తలపడుతున్నాయి. జింబాబ్వే వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు వన్డే వరల్డ్ కప్ కు అర్హత సాధిస్తాయి. భారతదేశంలో అక్టోబర్ 5న వన్డే వరల్డ్ కప్ మొదలవ్వనుంది. 2011లో ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో వరల్డ్ కప్ నెగ్గిన టీమిండియా మరోసారి కప్పుపై కన్నేసింది. ఒకవేళ భారత చాంపియన్‌గా నిలిస్తే మూడోసారి వన్డే వరల్డ్ కప్ గెలిచిన జట్టుగా రికార్డుల్లోకి ఎక్కుతుంది.

## వరల్డ్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ డబుల్స్ ర్యాంకింగ్స్

### మూడో ర్యాంకుకు చేరిన చిరాగ్-సాత్విక్ జోడీ



న్యూఢిల్లీ,జూన్20 : భారత స్టార్ బ్యాడ్మింటన్ డబుల్స్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి కెరీర్ బెస్టు ర్యాంక్ సాధించారు. రెండు రోజుల క్రితం తొలి సూపర్ 1000 పురుషుల టైటిల్ నెగ్గిన వీళ్లు 3వ ర్యాంకుకు ఎగబాకారు. వరల్డ్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ మంగళవారం డబుల్స్ ర్యాంకింగ్స్ ప్రకటించింది. గత ఏడాది కాలంగా నిలకడగా రాణిస్తున్న చిరాగ్-సాత్విక్ మూడో ర్యాంకులో నిలిచారు. ఇండోనేషియాకు చెందిన ఆర్డియాంటో, అల్ఫియాన్ ద్వయం అగ్రస్థానం దక్కించుకున్నారు. చైనా డబుల్స్ ప్లేయర్లు లియాంగ్, వాంగ్ రెండో రెండో ర్యాంక్ సాధించారు. పురుషుల సింగిల్స్‌లో భారత క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ మూడు ర్యాంకులు మెరుగుపరచుకొని టాప్ 20లోకి వచ్చాడు. మలేషియా మాస్టర్స్‌లో సత్తా చాటిన శ్రీకాంత్ ఈ టోర్నీలో మాత్రం తేలిపోయాడు. క్వార్టర్ ÷నైల్లోనే వెనుదిరిగి నిరాశపరిచాడు.చిరాగ్ -సాత్విక్ డబుల్స్‌లో గత ఏడాది నుంచి అత్యుత్తమంగా ఆడుతున్నారు. 2023లో సాత్విక్ - చిరాగ్ జోడీ టైటిళ్ల వేట కొనసాగిస్తున్నారు. ఆదివారం జరిగిన ఇండోనేషియా ఓపెన్ డబుల్స్ ఫైనల్లో ఈ జోడీ వరల్డ్ చాంపియన్స్ ఆరోన్ చియా, సోహ్ వూహి ఇకీపై సంచలన విజయం సాధించారు. వరుస సెట్లలో 21-17, 21-18 తేడాతో చిత్తు చేశారు. దాంతో, తొలిసారి సూపర్ 1000 టైటిల్ చాంపియన్లుగా నిలిచిన భారత షట్లర్లుగా రికార్డు సృష్టించారు. అంతకుముందు వీళ్లిద్దరూ స్విస్ ఓపెన్ టైటిల్ నిలబెట్టుకున్నారు. అంతేకాదు కామన్‌వెల్త్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన విషయం తెలిసిందే.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com